నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
మంగళవారం 04 జులై 2023 | 1

పంట నష్టపరిహారం చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-మల్హర్‌రావు

2022లో అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతిన్న బాధిత రైతులకు మండలంలోని నాచారం గ్రామంలో సోమవారం భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అనేక రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్నడూ లేనివిధంగా గత సంవత్సరంలో అకాల వర్షాల వల్ల రైతులు వేసుకున్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతుల కన్నీటి దుస్థితికి చలించిపోయి ఎకరానికి రూ.13వేలు నష్టపరిహారం మంజూరు చేసిన ఎంతో తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఎంపీపీ, సర్పంచ్ కాసాని రామయ్య శ్రీశైలం, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏటూరు నాగారం ఎస్సైగా కృష్ణ ప్రసాద్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ఏటూరునాగారం ఎస్సైగా గుర్రం కృష్ణప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది మే 21 తేదీ నుంచి సెలవుపై కృష్ణప్రసాద్ వెళ్లడంతో ఆయన స్థానంలో తాడ్వాయి సెకండ్ ఎస్సై శ్రావణ్‌కుమార్ ఏటూరునాగారం ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించారు. గుర్రం కృష్ణప్రసాద్ సెలవు ముగిసిపోవడంతో ఆయన విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయనను సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి సింగిల్ డిజిటే..

కుంభకోణాలకు పేటెంట్ కాంగ్రెస్‌దే

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీకి సింగిల్ డిజిటేనని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి స్పష్టం చేశారు. సోమవారం హన్మకొండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జనగర్జనలో కాంగ్రెస్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అయిన ఖర్చు రూ.80 వేల కోట్లయితే లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్ గాంధీ చెప్పడాన్ని ఖండించారు. రేవంత్, భట్టి ఇచ్చిన స్క్రిప్ట్‌ను రాహుల్ చదివారన్నారు. కర్నాటకలో ఫించన్ రూ.800 ఇస్తూ, తెలంగాణలో రూ.4 వేల ఫించన్ ఇస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బలిదానాలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అన్నారు. కుంభకోణాలకు పేటెంట్ హక్కులు కాంగ్రెస్‌వేనన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిజెపికి ఎక్కడా డిపాజిట్ కూడా రాదన్నారు. కుంభకోణాలకు సంబంధించి పేటెంట్ హక్కులున్నది కాంగ్రెస్ పార్టీకేనన్నారు. గిరిజన యూనివర్సిటీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్ష ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ఈ నెల 8వ తేదీన ప్రధాని మోదీ వరంగల్‌కు వచ్చేలోపు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కేబినెట్‌లో తీర్మానం చేయించాలని మంత్రి కిషన్‌రెడ్డిని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని చూస్తే జాలేస్తుందన్నారు. కనీస సమాచారం లేకుండా గిరిజన యూనివర్సిటీపై మాట్లాడారని, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంతో నడిపిన ఉత్తరప్రత్యుత్తరాలు కిషన్‌రెడ్డికి వాట్సాప్ ద్వారా పంపనున్నట్లు చెప్పారు. రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీకి హామిలనిచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నేను డిప్యూటీ సిఎం, విద్యాశాఖ మంత్రిగా వున్నప్పుడే ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కేంద్రానికి లేఖరాయడం జరిగిందన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు 2019లోనే ములుగు జిల్లా జాకారంలో 335 ఎకరాల భూమిని కేటాయించి విషయాన్ని కేంద్రానికి వివరించామన్నారు. నాటి నుండి నేటి వరకు నాలుగేండ్లు గడిచినా కేబినెట్‌లో నిర్ణయం తీసుకోలేదని, పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీ ఏర్పాటు బిల్లు పెట్టలేదని, ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షనే అని తెలిపారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టకుండా యూనివర్సిటీ ఏర్పాటు జరుగదన్నారు. 2020లో నాటి మానవవనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి సుబ్రహ్మణ్యం ములుగును సందర్శించి జాకారంలోని యూత్ హాస్టల్‌లో తాత్కాలికంగా యూనివర్సిటీని నిర్వహించవచ్చని అభిప్రాయపడ్డ విషయాన్ని 'కడియం' గుర్తు చేశారు. రూ.865 కోట్లు ఖర్చవుతుందని కూడా సంబంధిత శాఖ కేంద్ర ప్రభుత్వానికి నివేదికనిచ్చిందన్నారు. దీనిపై పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టకుండా మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనైనా గిరిజన యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించాలన్నారు. కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని ప్రధాని మోదీ వరంగల్ నగరానికి వస్తారని 'కడియం' ప్రశ్నించారు. విభజన చట్టంలో తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామినిచ్చి, ఇప్పుడు కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని పార్లమెంటులో చెప్పి మరీ గుజరాత్, మహారాష్ట్రకు మంజూరు చేసి వివక్ష ప్రదర్శించారన్నారు. ఈనెల 8న వ్యాగన్ తయారీ కేంద్రానికి ప్రధాని శంకుస్థాపన చేస్తున్నట్లు చెబుతున్నా ఇప్పటికీ డీపీఆర్ రూపొందించకుండా మోసం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటిస్తే రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కనీసం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో కనీసం సర్వే కూడా చేయించలేదన్నారు. తొమ్మిదేండ్లలో కేంద్ర ప్రభుత్వం గుజరాత్‌కు ఎన్ని నిధులు, ప్రాజెక్టులు ఇచ్చింది?, తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని ఇచ్చిందనే విషయంపై ఈనెల 8వ తేదీలోపు వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమా అని కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. లేదంటే బహిరంగసభ పెట్టే హక్కు మీకుండదన్నారు. ఎన్నికల నేపథ్యంలో కర్నాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదానిచ్చిందని, ఈ ప్రాజెక్టుకు రూ.5,300 కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరినా స్పందించకపోవడం వివక్ష కాదా అని ప్రశ్నించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనూ ఎన్నికల నేపథ్యంలో కెన్‌బెవా ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదానిచ్చారన్నారు.

8లోపు కోచ్ ఫ్యాక్టరీపై ప్రకటన చేయాలి : దాస్యం

ఈనెల 8వ తేదీలోపు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలెప్పుడొచ్చినా ముచ్చటగా మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనన్నారు. 'కుడా' ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ..

ఇరువురి నేతల మాటల యుద్ధం

ఎవరి వ్యూహం వారిదే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



బీఆర్ఎస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను ఇవ్వడం లేదని ఆరోపించిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తుందని ప్రతి విమర్శలు చేయడం రాజకీయ చర్చకు దారితీసింది. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తుండగా, ఎన్ని లేఖలు రాసినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని బీజేపీ నేతలు ప్రతి విమర్శలకు దిగారు. దీంతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖలను బహిర్గతం చేశారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా వరంగల్‌కు ప్రధాని మోడీ ఏ ముఖం పెట్టుకొని వస్తారని నిలదీశారు. దీంతో రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరికివారు తమంతట తాము కృషి చేయాల్సి ఉండగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం సహకరించుకోకుండా మాటల యుద్ధానికి దిగడంతో ప్రజలు విస్తు పోతున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ మేరకు విభజన చట్టంలో పార్లమెంటు హామినిచ్చింది. ఈ హామిలను బిజెపి ప్రభుత్వం అమలు చేయకపోవడంపై రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని తరుచూ నిలదీస్తుంది. దీంతో రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం పరాకాష్టకు చేరుకుంది. బీఆర్ఎస్ ప్రచారాన్ని తిప్పికొట్టడానికి బీజేపీ కేంద్ర మంత్రులు, నేతలు కేంద్రం మంజూరు చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను, భూములను ఇవ్వడం లేదని ప్రచారం చేయడం ప్రారంభించింది.

కేంద్ర ప్రభుత్వం వివక్షపై బిఆర్ఎస్ నజర్

కేంద్ర ప్రభుత్వం పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి, తెలంగాణలో ఏర్పాటు చేయకపోవడంపై స్పందించింది. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించిన కేంద్రం, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయకపోవడంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేయడంతో బీజేపీ నేతలకు ఇబ్బందికరంగా మారింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా పీఓహెచ్ షెడ్ మంజూరు చేయడంతో మళ్లీ రెండు పార్టీల మధ్య లొల్లి ప్రారంభమైంది. దీంతో ఎట్టకేలకు పిఓహెచ్ షెడ్‌తోపాటు వ్యాగన్ తయారీ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ కేంద్రానికి సైతం ఇప్పటి వరకు జీవో జారీ చేయకపోవడం గమనార్హం. ఇదిలావుంటే ఈనెల 8వ తేదీన ప్రధాని మోదీ వరంగల్ పర్యటన ఖరారైంది. దీంతో రెండు పార్టీల నేతలు మాటలకు పదును పెట్టారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకొని వరంగల్‌కు వస్తారని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రశ్నించడం గమనార్హం. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీపై నేటికీ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎలాంటి ప్రకటన చేయకపోవడం కూడా విమర్శలకు తావిచ్చింది.

నిధులు, ప్రాజెక్టులపై బహిరంగ సవాల్

కేంద్ర ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్లలో గుజరాత్‌కు ఎన్ని నిధులు, ఎన్ని ప్రాజెక్టులు మంజూరు చేశారు ? తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని నిధులు, ప్రాజెక్టులు మంజూరు చేశారనే విషయపై బహిరంగ చర్చకు సిద్ధమా ? అని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్టే తెలంగాణకు నిధులిచ్చారే తప్పా ఎక్కువ నిధులిచ్చిందేమి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం రాసిన ఏ లేఖకు సమాధానం ఇవ్వడం లేదని మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించడంతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖలను మీడియాకు విడుదల చేశారు. ఈనెల 8వ తేదీన ప్రధాని మోదీ వరంగల్‌కు రానుండడంతో రెండు పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి.



జర్నలిస్టుల నివేశన స్థలాల కోసం...

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హన్మకొండ

వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందించాల్సిన నివేశన స్థలాల కోసం ఏర్పడిన సిక్స్ మెన్ కమిటీ సోమవారం సమావేశం నిర్వహించింది. కన్వీనర్ బీఆర్ లెనిన్, సభ్యులు బొక్క దయాసాగర్, వేముల నాగరాజు, గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్, బొల్లారపు సదయ్య పాల్గొని పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏకశిలా, కాకతీయ హౌసింగ్ సొసైటీల్లో సభ్యులుగా లేనివారి నుండి జులై, 5, 6వ తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో దరఖాస్తులు తీసుకోవాలని సిక్స్‌మెన్ కమిటీ తీర్మానించింది. నగర వర్కింగ్ జర్నలిస్టులకు నివేశన స్థలాల కోసం ఏర్పడిన సిక్స్ మెన్ కమిటీ కాకతీయ, ఏకశిలా... ఈరెండు సొసైటీల నుండి జాబితాలు తీసుకొని, రెండు సొసైటీల్లో లేని జర్నలిస్టుల దరఖాస్తులను క్రోడీకరించి తుది జాబితాలను ప్రభుత్వానికి అందజేయాలని మీడియా అకాడమీ ఛైర్మెన్ అల్లం నారాయణ సూచించడంతో నిర్ణయం తీసుకున్నట్టు సిక్స్ మెన్ కమిటీ పేర్కొంది. ఈనెల 5, 6వ తేదీల్లో రెండు సొసైటీల్లో లేని జర్నలిస్టులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో దరఖాస్తులు సమర్పించాలని కమిటీ సభ్యులు తెలిపారు. కాకతీయ, ఏకశిల హౌసింగ్ సొసైటీల బాధ్యులు వారి జాబితాలను నేడు(4-7-2023) సాయంత్రంలోగా సిక్స్ మెన్ కమిటీకి అందించాలన్నారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించే బహత్తర కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ మరోసారి లేఖలు రాయాలని తీర్మానించినట్టు చెప్పారు. సిక్స్ మెన్ కమిటీలో కన్వీనర్ కు అత్యవసర సమయంలో చేదోడు, వాదోడుగా ఉండేందుకు సభ్యులు బొక్క దయాసాగర్, వేముల నాగరాజును కో-కన్వీనర్లుగా కొనసాగించాలని ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు.



కాళేశ్వరంలో ఎత్తిపోతలు ప్రారంభం

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధి కాళేశ్వరం ప్రాజెక్టులో మళ్లీ ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. గత ఏడాది భారీ వర్షాలు, వరదలతో పంప్ హౌస్ నీట మునిగిపోయింది. నెలల తరబడి మోటార్లకు మరమ్మతులు చేపట్టి ట్రయల్ చూశారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో సోమవారం ఎత్తిపోతలు ప్రారంభించారు. లక్ష్మి పంప్‌హౌస్‌లో 5 మోటార్లతో జలాలను ఎత్తిపోస్తున్నారు. గోదావరి జలాలు గ్రావిటీ కాలువ ద్వారా అన్నారం బ్యారేజీకి తరలిపోతున్నాయి. మేడిగడ్డ బ్యారేజీకి ఎగువ ప్రాంతం నుంచి 6,400 క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతోంది. ప్రస్తుతం 3.5 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది.

ఇంటి బేస్మెంట్ ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-గణపురం

ఇంటి బేస్మెంట్ ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై మ్యక అభినవ్ సోమవారం తెలిపారు. గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధి మాధవ రావుపల్లి కాలనీలో గట్టు రవీందర్ తన ప్లాట్ ఇంటి బేస్మెంట్ నిర్మించుకున్నాడు.దానిని గణపురం గ్రామానికి చెందిన బూర రమేష్ అక్రమంగా ధ్వంసం చేశాడు. రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై అభినవ్ హెచ్చరించారు.

ప్రభుత్వ భూమిలో గుడిసెలు... పేదల హక్కు

ప్రజా సంఘాల ఐక్యవేదిక

రాష్ట్ర కన్వీనర్ సుంకరి వీరయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ సాయుధ పోరాట వారసురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో కొనసాగుతున్న గుడిసెల పోరాటం దాడులు, దౌర్జన్యాలతో ఆగదు అని, రాజ్యాంగ బద్ధంగా భూమి లేని పేదలు ప్రభుత్వ భూ మిలో గుడిసెలు వేసుకోవడం వారి హక్కు అని, కలెక్టర్, ఎమ్మెల్యే వారికి అండగా నిలబడి ఇంటి స్థలా లు ఇవ్వాలని ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ సుంకరి వీరయ్య అన్నారు. సోమ వారం మహబూబాబాద్ జిల్లాలో గుడిసెవాసులు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజాసం ఘాల నాయకులు గుణగంటి రాజన్న, ఆకుల రాజు మండా రాజన్న అధ్యక్షతన మహా ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వీరయ్య పాల్గొని మాట్లాడా రు. దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో ఎక్కడినుంచి వచ్చిన వారికైనా ఎక్కడైనా నివసించే హక్కు ఉన్నదని అన్నారు. ప్రధానమంత్రి, సీఎం వేల కోట్ల రూపాయలతో గృహాలు నిర్మించుకుంటున్నారని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి మాత్రం చేతులు రావడంలేదని విమర్శించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న కోటీశ్వరులపై సివిల్ కేసులు పెడుతున్నారని పేదలపై మాత్రం క్రిమినల్ కేసులు పెడుతున్నారని ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ బకాసురులు వేలాది ఎకరాల భూమిని ఆక్రమించుకుంటే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నిలువ నీడ లేని పేదలు తడక చాటు కోసం బతుకు కోసం 60 గజాల భూమిపై గుడిసెలు వేసుకుంటే వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసి లాఠీలు జులుపించి జైలుకు పంపి వేధిస్తున్నారని అన్నారు. పేదలకు భూమి జీవన్మరణ సమస్య అని పోలీస్ దాడులు అధికారుల కక్ష సాధింపు చర్యలు చేస్తే భూమి వదిలిపెట్టమనిహెచ్చరించారు. ఒక గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత సర్పంచ్, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులపై ఉన్నదని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాత్రం ప్రజా ప్రతినిధులు పట్టింపు లేని ధరణి హౌలంబిస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ పెద్దలకు లొంగిపోయి పేదలకు అన్యాయం చేస్తున్నారని వారి హక్కులను కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం కూడా వివక్షపూరితంగా వ్యవహరించొద్దని అన్నారు. పోలీస్ యంత్రాంగం పేదల గుడిసెలపై దౌర్జన్యంగా దాడులు చేసి పేదలను అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రశ్నించడం సమంజసం కాదన్నారు. మానుకోట ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తన సామాజిక వర్గానికి చెందిన మహిళను పోలీస్ స్టేషన్‌లో పెట్టి కొడుతుంటే పట్టించుకోకపోవడం బాధ్యత రాహిత్యం కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ తక్షణమే స్పందించి పోలీస్ స్టేషన్‌లలో ఉన్న మహిళలను విడిపించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కలెక్టరేట్ భవన సముదాయం పక్కన పేదలకు గుడిసెలు ఎలా ఇస్తామని కలెక్టర్ ప్రశ్నిస్తున్నాడని, కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే అటెండర్, డ్రైవరు, స్వీపర్ పేదలు కాదా అని ప్రశ్నించారు.





తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయవద్దని హెచ్చరించారు. 38వ ఆర్టికల్ ప్రకారం ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడంలో కలెక్టర్ కీలకపాత్ర పోషించాలని అన్నారు. గుడిసెల పోరాటం పేదల జీవన్మరణ సమస్య అని అన్నారు. అనంతరం ప్రజాసంఘాల పోరాట వేదిక ప్రతినిధి వర్గం జిల్లా కలెక్టర్ శశాంక్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు సాదుల శ్రీనివాస్, సుర్ణపు సోమయ్య, అల్వాల వీరయ్య, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, ఆంగోతి వెంకన్న, దుడ్డల రామమూర్తి, గాడి పల్లి ప్రమీల,బొల్లం అశోక్, గౌని వెంకన్న, కందునూరి కవిత, కందునూరి శ్రీనివాస్ కుర్ర మహేష్, మారుతినేని పాపారావు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

కలెక్టరేట్‌ల ఎదుట ధర్నాలు

నవతెలంగాణ-వరంగల్/భూపాలపల్లి/జనగామ

వరంగల్ జిల్లాలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు లేని నిరుపేద లందరికీ ఇంటి స్థలాలు కేటాయించి, ఇండ్ల నిర్మాణం కోసం పేదలందరికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు,కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు కేటాయించాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు వేలాది మందితో ముట్టడి కార్యక్రమం చేపట్టారు. పోలీసులు భారీగా మోహరించి కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం మూసివేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు మహా ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టి స్కైలాబ్ బాబు హాజరై మాట్లాడారు. ఉండడానికి ఇల్లు లేక చేతినిండా పనులు దొరక్క అద్దె ఇండ్లల్లో ఉంటూ పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానమం త్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయాలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామన్న హామీని అమలు చేయాలని కోరారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి రూ.3 లక్షలు ఆర్థిక సాయం సరిపోవని రూ.5 లక్షలకు పెంచాలన్నారు..వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ... జిల్లాల్లో 19 కేంద్రాల్లో, 35 వేల మంది పేదలు ఇండ్లు వేసుకొని నివాసముంటున్న వారినందరినీ అర్హులుగా గుర్తించాలని కోరారు. జీవో 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు క్రమబద్ధీకరణ చేసి వెంటనే అమలు చేయాలని కోరారు. 2020 కంటే ముందే ఇల్లు కట్టుకొని ఉండాలనే నిబంధనలతో పాటు లబ్దిదారుల పేరు మీద ఏదైనా ఒక ఆధారం ఉండాలనే నిబంధనతో పట్టాలు పొందే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. గుడెసెలు వేసుకున్న పేదలపై నిర్బంధాన్ని ప్రయోగించి, అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్లు నిర్మా ణం చేసుకున్న వారందరికీ ఇంటి పట్టాతోపాటు ఇంటి నెంబరు, కరెంటు మీటరు, వాటర్ కనెక్షన్లతోపాటు గృహలక్ష్మీ పథకం కింద ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాదవి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం సాగర్, ముక్కెర రామస్వామి,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమార స్వామి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, అవాజ్ జిల్లా నాయకులు బషీర్, సీఐటీయూ జిల్లా కోశాధికారి సింగారపు బాబు, జిల్లా నాయకులు అక్కేనపల్లి యాదగిరి, హన్మకొండ శ్రీధర్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బోళ్ల సాంబయ్య, ఈదునూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

రూ.10లక్షలు కేటాయించాలి : బందు సాయిలు

గుడిసెవాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అవార్డు యోజన పథకం కింద పది లక్షల కేటాయించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు బందు సాయిలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ... గుడిసే వాసులందరికీ 125 గజాల స్థలం కేటాయించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఐదున్నర లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. గుడిసె వాసుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. కేంద్రంలో మోడీ రూ.467కోట్లతో బిల్డింగ్ నిర్మించుకుంటున్నాడని, అవాజ్ యోజన పథకం కింద పేదలందరికీ రూ.10లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఇస్తామని చెప్పి విస్మరించాడని దుయ్యబట్టారు. వామ పక్షాల ఆధ్వర్యంలో పోరాడి తెచ్చుకున్న ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడిచారని అన్నారు. సమాచార హక్కు చట్టం అమలు జరగటం లేదని, మోడీ పాలనలో దళిత గిరిజనులు మహిళలకు మైనార్టీలకు వెనుకబడ్డ తరగతులకు రక్షణ లేకుండా పోతోందని అన్నారు. కొత్త పరిశ్రమలు కొత్త కొలువు లేవని, నిరుద్యోగ వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి రజనీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రాజేందర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏ శ్రీకాంత్, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఓదెలు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ప్రీతి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చెన్నూరు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సమ్మక్క,రైతు సంఘం నాయకులు రాధార మల్లయ్య, మహిళా సంఘం నాయకురాలు వి లక్ష్మి, కోమల, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్, డీవైఎఫ్ఐ నాయకులు అఖిమ్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు ఎస్ మల్లయ్య, పట్టణ పేదల నాయకులు వి రాజయ్య పాల్గొన్నారు.

'పేదలందరికీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలి'

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరుపేదలందరూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. కలెక్టరేట్‌లోకి చొచ్చుకపోనివ్వకుండా పోలీసులు ముళ్ల కంచెలు వేసి బందోబస్తు చేపట్టారు. పేద ప్రజలు ఆందోళన నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులకు ప్రజా సంఘాల నాయకులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. ముండ్ల కంచె తొక్కుకుంటూ లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకనూరి ఉపేందర్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబాన, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 65 కేంద్రాల్లో సుమారు లక్ష మందికి పైగా పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని అన్నారు. జనగామ జిల్లాలో మూడో







విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు 1144 మందికి పట్టాలిచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. దీంతో వారికి ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మించుకుంటున్నారని అన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. పటేల్‌గూడెం, నెల్లుట్ల శివారు గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అన్నారు. కళ్లెం మంచుపుల గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని కోరారు. నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దరఖాస్తు చేసుకున్న పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాలో భూ బకాసురుల నుండి ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు పంచాలని అన్నారు. బచ్చనపేట మండలం చిన్నరాంచెర్ల రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 174లో అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండలంకు చెందిన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకష్ణ మతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నింధితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్, రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్, డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దూసరి నాగరాజు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర సురేష్‌నాయక్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి
తాడిచెర్ల రైతుల విజ్ఞప్తి



నవతెలంగాణ-మల్హర్‌రావు

టీఎస్ జెన్కో భూ సేకరణలో భాగంగా మండల కేంద్రమైన తాడిచర్ల, కాపురంలో 915 సర్వే నంబర్‌లో భూమి తీసుకోగా, మిగిలిన భూమిని తీసుకొని బాధిత రైతులని ఆదుకోవాలని తాడిచెర్ల రైతులు కోరారు. సోమవారం పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మదుకర్, మండల రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావుతో కలిసి జెన్కో సీఎండీ ప్రభాకర్‌రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. సాగుకు ఇబ్బంది కర పరిస్థితులు తలెత్తుతున్నాయని అన్నారు. సీఎండీ సానుకూలంగా స్పందించి త్వరలోనే నిర్ణయం తీసుకొని సర్వేకు ఆదేశాలు జారీ చేయనున్నట్టు హామీనిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత రైతులు బండి శ్రీను, పన్నల ఓదెలు, మొర సమ్మయ్య, గట్ల సత్యనారాయణ, చింతల లింగమ్మ, నారాయణ, రామీడి మొగిలి పాల్గొన్నారు.

స్పోర్ట్స్ పాఠశాలకు మండల విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలోని పలు క్రీడా పాఠశాలలకు విద్యార్థులకు ఎంపికలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశా లలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి గొంది. దివాకర్ తెలిపారు. మండలంలో వివిధ గ్రామాల విద్యార్థులు పాల్గొనగా ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 9 నుండి 15 వరకు ములుగులో జిల్లా స్థాయి ఎంపిక ఉంటుందన్నారు. ఇందులో ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపిస్తారని అన్నారు. స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, పీడీలు మెడిశెట్టి సుధాకర్, కనకయ్య, కష్ణ, పిఈటిలు దీప్తి, నరేష్ పాల్గొన్నారు

గిరిజన జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్ : మంత్రి

నవతెలంగాణ -తాడ్వాయి

గత ప్రభుత్వాలు మూడు లక్షల ఎకరాలకు పట్టాల పంపిణీ చేస్తే సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో ఒకే రోజు 4 క్షల60వేల ఎకరాల పోడు భూములకు పట్టాలను అందించి ఏజెన్సీ గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాడని రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అధ్యక్షతన పోడు సాగుదారులకు అటవీ హక్కు పత్రాలు, జిల్లాలో ప్రభుత్వ నిషేధిత సంస్థల్లో పనిచేస్తూ లొంగిపోయిన కుటుంబాలకు ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే సేవాలాల్, కొమురం భీమ్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగ జ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్, ఓఎస్‌డి అశోక్ కుమార్, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్‌తో కలిసి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి సాగుదానికి హక్కు పత్రం అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గిరిజన రైతులకు పోడు పట్టాలను అందించడంతో పాటు అర్హులైన గిరిజనేతర రైతులకు సైతం పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిన ఏకైక కలెక్టర్ ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య అని కొని యాడారు. పోడు రైతులకు హక్కు పత్రాలతోపాట రైతుబంధు, రైతు బీమా కోసం రూ.406 కోట్లను వెచ్చిస్తున్నట్టు తెలిపారు. గిరిజన విద్యార్థుల నాణ్యమైన విద్యను అందించేందుకు తగిన వసతుల ను ఏర్పాటు చేయడంతో మెరుగైన ఫలితాలు సాధి స్తున్నారన్నారు. ఆశ్రమ పాఠశాల్లో ప్రస్తుతం లక్ష30 వేలమంది విద్యార్థులున్నారని అన్నారు. గిరిజనేతర రైతుల భూముల జోలికి అటవీశాఖ అధికారులు వస్తే అండగా ఉంటామని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడని కాంగ్రెస్ నేతలు ఇప్పుడు



మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఐటీడీఏలను బలోపేతం చేసి ఐఏఎస్ అధికారులు నియమించి గిరిజనులకు సేవలందిస్తానున్నమన్నారు.

మేడారం మహా జాతర పగడ్బందీగా నిర్వహించాలి

వచ్చే సంవత్సరం 2024 ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే మేడారం మహా జాతరకు గత జాతర కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించి పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం పోడు



భూముల పట్టాలు పంపిణీ అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించి మంత్రి మాట్లాడారు. సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అనంతరం మేడారంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఆమె వెంట ఎంపీపీ వాణిశ్రీ, శ్రీనివాస్, శ్రీదేవి, జెడ్పీటీసీ పాయం రమణ, హరిబాబు, భవాని, కో ఆప్షన్ మెంబర్ వలియా బి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ పూజారిలు జగ్గారావు, ఉపేందర్, ఆదివాసులసంఘం అధ్యక్షుడు మహిపాల్, మేడారం సర్పంచ్ బాబురావు, మండల స్పెషల్ ఆఫీసర్‌లు ఆర్డీవో రమాదేవి, సీఈఓ ప్రసూనా రాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్‌రెడ్డి, ఐటీడీఏ పీఓ అంకిత్, ఓఎస్‌డి అశోక్ కుమార్, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ పూజారి జగ్గారావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, ఆర్అండ్‌బి ఈఈ వెంకటేష్, పంచాయ తీరాజ్ ఈఈ దిలీప్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, పంచాయతీ అధికారి వెంకయ్య తదితరులు ఉన్నారు.



మంత్రి సత్యవతి రాథోడ్

ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- ములుగు

ములుగు పర్యటన సందర్భంగా రాష్ట్ర గిరిజన,స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ గట్టమ్మ ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురు పౌర్ణమి మహోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంను జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట రేడ్కో ఛైర్మెన్ సతీష్ రెడ్డి,మాజీ ఎంపీ సీతారాం నాయక్,గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ గోవిందు నాయక్, ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్,టౌన్ అధ్యక్షులు చెన్న విజయ్,ఆత్మ ఛైర్మెన్ చక్రపాణి, జకారం సర్పంచ్ దాసరి రమేష్, ఎంపీపీ శ్రీదేవి,జెడ్పీటీసీ భవాని,జిల్లా ఎంపీటీసీ ఫోరం పోరిక విజయ్‌రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులను ఖండించాలి
తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి అమ్జద్

నవతెలంగాణ- ములుగు

ఇల్లు, ఇంటి స్థలాలకు సంబంధించి జీఓ58 అమలు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే ధర్నాను అడ్డుకునేందుకు పోలీస్ శాఖ అనుమతి ఇవ్వకుండా ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులను అరెస్టు చేయాడన్ని ఖండించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి అమ్జద్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఐదు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నాయకులను పోలీసులు అరెస్టులు చేయడం సరైంది కాదని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ప్రజాస్వామ్యం పద్ధతిలో ఆందోళన పోరాటాలను ప్రజల కోసం చేస్తూన్న నాయకులును అరెస్టు చేయడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని అన్నారు. అక్రమ అరెస్టులను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. జి రవి గౌడ్, కోర్ర రాజు, బోడ రమేష్, మామిడి నటరాజు, జి పరశురాములను అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై వదిలిపెట్టారు.

ఈవీఎంలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

ప్రతి ఈవీఎంనూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాంలో రానున్న ఎన్నికల కోసం నిర్వహిస్తున్న ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీని(ఫస్ట్ లెవెల్ చెకింగ్), ఈవీఎంలను భద్రపర్చే తీరును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈవీఎం బ్యాలెట్ యూనిట్ (బీయూ), కంట్రోలింగ్ యూనిట్ (సీయూ), వీవీ పాట్ యంత్రాలను మొదటి దశలో పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరిచే గదిని, సమస్యలు తలెత్తిన ఈవీఎంలను వేరుగా భద్రపర్చే విధానాన్ని, భద్రతా సిబ్బంది నిబంధనలను, బ్యారికేడింగ్ విధానాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ ఎన్నికల విభాగం డీటీలు అనిస్ ఫాతిమా బేగం, మల్లేశ్వరరావు, చైతన్య, మమత తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి
జిల్లా అదనపు కలెక్టర్ వైవీ గణేష్

నవతెలంగాణ - ములుగు

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టర్ (రెవెన్యూ) వైవీ గణేష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం 64 దరఖాస్తులు రాగా 30 రెవెన్యూ శాఖకు, 6 2 బీహెచ్‌కే, 4 పెన్షన్, 24 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీల ను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. జిల్లా విద్య శాఖ అధికారి పాణిని, జిల్లా వ్యవసాయశాఖ అధికారి గౌస్ హైదర్, డివైఎస్ఓ వెంకటరమణ చారి, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ల్యాండ్ సర్వే అధకారి ,రాజ నర్సయ్య, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



'అవగాహన పెంపొందించుకోవాలి'

నవ తెలంగాణ-గణపురం

సింగరేణి కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు రక్షణ చర్యలపై అవగాహన పెంపొందించుకోవాలని సింగరేణి సంక్షేమ అధికారి సాయి కృష్ణ, ఫిట్ సేఫ్టీ కమిటీ సభ్యుడు బుల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం సింగరేణి లో జరుగుతున్న గని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల దృష్ట్యా సింగరేణి జీఎం విడుదల చేసిన సర్క్యులర్‌ను అనుసరించి ప్రాజెక్ట్ సంక్షేమాధికారి, సేఫ్టీ కమిటీ సభ్యులు సంయుక్తంగా ఆయా గనులలో తరుచు ప్రమాదలకు గురయ్యే ఉద్యోగులను గుర్తించారు. వారికి విధులు నిర్వహించే క్రమంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై అవగాహన కల్పించారు. ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న, కార్మికులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్తితిని తెలుసుకున్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇక పై 'ప్రమాదల నివారణకు నా రక్షణ నా బాధ్యత' నినాదాన్ని తప్పకుండా పాటించాలన్నారు. గనులలో రోడ్డు ప్రమాదాల్లో గాయపడకుండా తగిన రక్షణ సూత్రాలు పాటిస్తామని ఉద్యోగులు అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, సంపత్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొరిమి సుగుణ, జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరం సెప్టెంబర్ నెల నుంచి నేటి వరకు ఉన్నటువంటి కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలన్నారు. 9, 10 తరగతుల మెనూ చార్జీలు చెల్లించాలని 1 నుంచి 8 తరగతుల వరకు ఉన్నటువంటి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పెంచిన గౌరవ వేతనం నెలకు 3000 రూపాయలు ఏరియల్ తో సహా చెల్లించాలని కోరారు..పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే జులై 10 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగు రమేష్, కడారి భవాని, బుర్రి భానుమతి, సరస్వతి తదితరు లు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి
జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 56 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

ఢీకొన్న రెండు ద్విచక్ర వాహనాలు
ముగ్గురికి గాయాలు, గండ్ర సత్యనారాయణరావు పరామర్శ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని బుర్రకా యలగూడెం గ్రామంలోని ములుగు - పరకాల ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... భూపాలపల్లి రూరల్ మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన పొన్నాల రాజేందర్ - మమత దంపతులు గణపురం నుండి స్వగ్రామానికి వెళ్తున్నారు. గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన రాజు ఎక్సెల్ బండిపై బుర్రకల గూడెం వస్తుండగా ఎదురెదురుగా వచ్చి ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వంద పడకల ఆస్పత్రికి తరలించారు. భూపాలపల్లి నుండి గణపురం వైపు వస్తున్న కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఘటన స్థలం వద్ద ఆగి గాయపడ్డ వారిని ఓదార్చారు. అంబులెన్స్‌కు కాల్ చేసి, వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీడి తిరుపతితో ఫోన్‌లో మాట్లాడారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
మంగళవారం 4 జులై 2023

నారాయణపురానికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని నారాయణపురం ఎస్సీకాలనీకి సంబంధించిన 70 మంది లబ్దిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి గాను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తమ నివాసంలో సర్పంచ్ కొత్తూరు రామ్మోహన్ సోమవారం ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేసి అభివృద్ధి కోసం కృషి చేస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, నాయకులు సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కాజీపేట/ఎన్‌జీవోస్‌కాలనీ

గ్రేటర్ వరంగల్ 56వడివిజన్ పరిధిలోని చెరువు శిఖం భూమి కబ్జా జరుగుతున్న విషయమై డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొంక హరిబాబు ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ నందు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈసం దర్భంగా హరిబాబు మాట్లాడుతూ చెరువు శిఖం భూమి కబ్జాకు గురవుతుందని, అట్టి భూ మి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించడం జరిగిందని, వెంటనే స్పందించిన కమిషనర్ భూమి కబ్జాకు గురికాకుండా మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులతో ఫోర్‌మెన్ కమిటీ ద్వారా సర్వే జరిపించి హద్దులు నాటి చెరువుకు సంబంధించిన భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాతంత్ర ఆలోచన వేదిక అధ్యక్షులు తుపాకుల దశరథం స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్సును ఢీ కొట్టిన లారీ
ఇద్దరి డ్రైవర్లకు తీవ్ర గాయాలు
స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు

నవతెలంగాణ-దామెర



హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ సమీపంలోని ఎస్‌బీఐటీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టీఎస్ ఆర్ టీసీ బస్సును లారీ ఢీకొనగా పరకాల డిపోకు చెందిన బస్సు హనుమకొండ వైపు వస్తుండగా ములుగు వైపు వెళ్తున్న ఖాళీ ఇసుక లారీ 163 నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు చిన్నగా ఉండడంతో వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఇరువురి డ్రైవర్లకు తీవ్ర గాయాలుకాగా బస్సు డ్రైవర్ భద్రయ్యకు కాలు క్యాబిన్‌లో ఇరుక్కోవడంతో ప్రయాణికులు, పోలీసుల సహాయంతో గంటన్నర పాటు తీవ్రంగా శ్రమించి డ్రైవర్‌ని బయటికి తీయడం జరిగింది. లారీ డ్రైవర్ శ్రీనివాస్ కాలికి తొడ భాగంలో పెద్ద గాయం కాగా ఇరువురిని అంబులెన్స్‌లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. బస్సులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేందర్ తెలిపారు. ఈసమయంలో రెండు కిలోమీటర్ల మేర వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం పోలీసులు వాహనాలను క్లియర్ చేశారు. సంఘటన స్థలానికి ఆర్టీసీ అధికారులు వచ్చి సందర్శించారు.



పీఆర్‌సీ అమలుకు ప్రభుత్వం సహకరించాలి
మంత్రులకు కేయూ ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర విశ్వవిద్యాలయాల భోధనేతర, విశ్రాంత ఉద్యోగుల పీఆర్‌సీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ సోమవారం మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల బోధనేతర, విశ్రాంత ఉద్యోగు పీఆర్‌సీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం 2021 ఆగస్టు మాసంలో జీవోఎంఎస్ నెం.93 జారీ చేసినట్లు వినతి పత్రంలో తెలిపారు. దానికి అనుగుణంగా రాష్ట్రంలోని ఉస్మానియ, కాకతీయ, తెలుగు, శాతవాహన, జేఎన్‌టీయూ, మహాత్మాగాంధీ, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ, తెలంగాణ, పాలమూరు, విశ్వవిద్యాలయాలకు ఇప్పటికే అమలవుతున్నదని కాకతీయ విశ్వవిద్యాలయంలో మాత్రం 2013లో నియామకమైన 80 మంది ఉద్యోగుల పీఆర్‌సీ అమలు విషయంలో ఎటువంటి స్పందన లేక సంవత్సరకాలంగా అధికారులు నిర్లక్ష్యానికి గురి చేస్తున్న విషయాలను, వివిధ భోధనేతర ఉద్యోగుల సమస్యలను కేయూ ఎన్‌జీఓ, నాల్గవ తరగతి సంఘాల బాధ్యులు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డికి తన నివాసంలో వినతి పత్రం అందజేశారు. అలాగే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకి మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. దానిపై స్పందించి సంబంధిత విద్యాశాఖ మంత్రికి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్‌ని, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లతో పాటు విద్యా శాఖామంత్రి దృష్టికి తీసుకెళ్లి లిఖితపూర్వకంగా లేఖ రాసి సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్య తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కేయూ ఎన్‌జీవో, నాల్గవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లకావత్ యాదగిరి, వల్లాల తిరుపతి, మహమ్మద్ అబ్దుల్ శూకూర్, పి.కొమురయ్య, ఎతిరాజుల సతీష్‌బాబు, పి.అంకూశ్‌లు పాల్గొన్నారు.



ఆస్పత్రుల్లో ఇబ్బందులపై స్పందించాలి

నవతెలంగాణా-మట్టెవాడ

కేఎంసీ వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఫెర్టిలిటీ, న్యూరో ఇతర విభాగాలందు సరైన సిబ్బంది లేకపోవడం వలన గ్రామాల నుంచి వచ్చే అనేకమంది పేషెంట్స్ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఓపి పేషెంట్స్‌కి మందులన్ని బయటనే ఖరీదు చేసుకోండని ప్రిస్క్రిప్షన్ రాస్తున్నారని స్పందించాలని కోరుతూ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపూర్ తెలంగాణ నేత్ర అవయవ శరీరధాతల అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో సోమవారం కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్‌ను ఆఫీస్ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అంకితభావంతో వైద్య సేవలు అందిస్తున్న కేఎంసీ ప్రిన్సిపాల్ వైద్య సేవలకు చేస్తున్న కృషికి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా విభాగాల్లో వారంలో రెండు మూడు రోజులు అనే నిబంధన వలన పేషెంట్స్‌కి ఆయా వారాలు తెలియక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, రూ.కోట్లు ఖర్చుపెట్టి వైద్యం అందించడానికి ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ పేషెంట్స్‌కి సరైన న్యాయం జరగడం లేదని అందరూ వాపోతున్నారని, సరైన మందులు ఖరీదు చేసి, పేషెంట్‌లకు ఉచితంగా ఇవ్వవలసిందిగా సీనియర్ సిటిజన్స్ మనవి చేశారు . అన్ని ఆసుపత్రులకు నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నందున వరంగల్, హనుమకొండలోని మెటర్నిటీ హాస్పిటల్స్, ఎంజీఎం వరంగల్ హాస్పిటల్, అనంత లక్ష్మీ ఆయుర్వేదిక్ హాస్పిటల్ వరంగల్ నందు అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసి, ఆసుపత్రుల బాగోగులకు కృషి చేయాల్సిందిగా కోరారు. బంగారు తెలంగాణ అంటే ఆరోగ్యకరమైన హాస్పిటల్స్‌గా తీర్చిదిద్దడం కాదని సరియైన అన్నీ రకాల మందులు పేషంట్లకు అందజేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసయ్య, డిఎస్పి రిటైర్డ్, ప్రధాన కార్యదర్శి తేరాల యుగంధర్, సిడబ్ల్యూసి మెంబర్ దామోదర్, రాజేందర్, అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు కొండ్రెడ్డి మల్లారెడ్డి, సీనియర్ సిటిజన్ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-నెక్కొండ

దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో డిటి రాజ్ కుమార్‌కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని దళిత హక్కుల పోరాట సమితి నెక్కొండ మండల అధ్యక్షుడు మైదం యాకయ్య ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు విచ్చేసి మాట్లాడుతూ దళితబంధు పథకాన్ని అర్హులైన అందరికీ ఇవ్వాలని దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని, జీవో నెంబర్ 25న సవరించి గృహలక్ష్మి పథకానికి ప్రతి నియోజకవర్గంలో ఎస్సీలకు 50 శాతం ఇండ్ల నిర్మాణానికి కేటాయించాలని, ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న వారికి జీవో నెంబర్ 58, 59 ప్రకారం పట్టాలిచ్చి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైదం యాకయ్యతోపాటు మండల కార్యదర్శి కణుకుల దేవపాల, ముడుసు పద్మ నరసింహస్వామి, లక్ష్మి, దబ్బేట వీరయ్య, అంకేశ్వర సతీష్, మొగపోతుల సావిత్రి బేతం ఉమ, బంటు రాధిక, భూ పెళ్లి పద్మ గోనె కళ్యాణి, సునీత జమాన్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల చెర నుండి దేశాన్ని రక్షించుకుందాం

పూలే అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకై ఉద్యమించాలి
కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-హన్మకొండ,



రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం పూలే అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమించాలని, మతోన్మాదుల చెర నుండి దేశాన్ని రక్షించుకుందామని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం కేవీపీఎస్ హన్మకొండ సౌత్ మండల కమిటీ సమావేశం 31వ డివిజన్ ఎంఆర్‌భవన్‌లో నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన బీజేపీ నేతలు తమ మతోన్మాద కాషాయ ఎజెండాను అమలు చేయడం కోసం రాజ్యాంగం రద్దుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. పూలే, అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తూ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతుందన్నారు. ప్రధాని ఒక వ్యాపారవేత్తగా మారి రిజర్వేషన్లకు ఎసరు పెడుతున్నదని చెప్పారు. రెచ్చగొట్టి చిచ్చు పెట్టాలని తమ మతోన్మాద కుయుక్తులు పన్నుతుందన్నారు. బీజేపీ పాలనలో దళితులు మహిళలపై హింస పెరుగుతుందన్నారు. ఆవుల పేరుతో దళితులు, మైనార్టీలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు రాష్ట్రంలో వివిధ గ్రామాలలో దళితులపై దాడులు జరుగుతుంటే బీఆర్‌ఎస్ ఉపేక్షిస్తుందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దళిత సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా అన్యాయం చేస్తుందన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయ సాధనకు కేవీపీఎస్ కృషి చేస్తుందన్నారు. కేవీపీఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ మతోన్మాద శక్తులు చాపకింద నీరులా అట్టడుగు పేదలను అణిచి వేయడానికి కుట్రలు చేస్తున్నారని, దేశసమైక్యత మతసామరస్యం కోసం అందరూ ఐక్యం కావాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి దూడపాక రాజేందర్, కానకం కావ్య రెనుకుంట్ల చందర్, తదితరులు పాల్గొన్నారు.

కోచ్ ఫ్యాక్టరీ ప్రకటించి.. మోడీ వరంగల్ రావాలి

తెలంగాణ ప్రజలకు బీజేపీ ఒరగబెట్టిందేమిటి ?
సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ



తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలపై ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభా పక్ష నాయకులు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటన నేపథ్యంలో విభజన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్శిటీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమతో పాటు ఏదేని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో వ్యాగన్ ఓవర్ హాలింగ్, వ్యాగన్‌ల తయారీ యూనిట్ ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గడిచిన తొమ్మిదేళ్ల పాలనలో కోచ్ ఫ్యాక్టరీలను గుజరాత్ తదితర రాష్ట్రాలకు తరలించుకుపోయిన నరేంద్ర మోడీ వెనుకబడిన తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయ లేదని ప్రశ్నించారు. తెలంగాణలోని ఏదో ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని, తెలంగాణను ఉద్ధరిస్తామని చెబుతున్న బిజెపి మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. విభజన హామీల అమలు కోసం సీపీఐ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 12 రోజుల పాటు ప్రజా పోరు యాత్ర నిర్వహించి హనుమకొండలో భారీ బహిరంగ సభ కూడా నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ విభజన హామీలు అమలు చేయకుండా వరంగల్ నగరంలో అడుగు పెట్టే అర్హత మోడీకి లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై కేంద్రం ఎందుకు వివక్ష చూపుతున్నదో బిజెపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికల స్టంట్ కోసం కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపి మతోన్మాద చర్యలతో పాటు, కార్మిక హక్కులను కాలరాస్తున్నదని, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోస్తున్నదన్నారు. దీంతో బిజెపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సీపీఐ లౌకిక ప్రజాతంత్ర విశాల ఐక్యవేదిక నిర్మిస్తున్నదని, బిజెపిని గద్దె దించడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోనూ బిజెపిని ఓడించడమే తమ ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని చెప్పారు. ఈవిలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, నాయకులు ఉట్కూరి రాములు, మంచాల రమాదేవి, భాషబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాష అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు .ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కరించకుండానే ముగిస్తున్నారని, ఇది సరియైన పద్ధతి కాదని, నాణ్యమైన ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం అవసరమని, ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించే క్రమంలో పరిష్కార సంబంధ ఫోటోను కూడా జత చేయాలని, అవసరమైతే జస్టిఫికేషన్ ఇవ్వాలని, ప్రతి నెల మూడవ శనివారం అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఎస్ఈలు, ప్రజావాణి సంబంధిత అంతర్గత సమాచారం ఏర్పాటు చేసుకుని సమీక్షించాలని, వివిధ విభాగాలు సమన్వయంతో పని చేయాలని, ఇందుకోసం రిజిష్టర్ నిర్వహించాలని ఇందులో పరిష్కృత సమస్యల సమాచారం నమోదు చేయాలని, 2017-18 నుండి 2021-22 వరకు సేస్ సంబంధిత సమాచారం అందజేయాలని, గత సంవత్సరం ఎంత సెస్ ఇచ్చారు? ఆడిట్ అబ్జెక్షన్ సం బంధిత సమాచారం అందజేయాలని, వర్షాకాలం నేపథ్యంలో ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలు సమ న్వయం చేసుకుంటూ డి-సిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, పెద్ద కాల్వల నాలాల డి-సిల్టింగ్ పూర్తి చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో గల్లిల్లో గల చిన్న కాలువల్లో డి-సిల్టింగ్ జరగడం లేదని, నీటి సరఫరా కు సంబంధించి లీకేజీలను అరికట్టాలని, రెవెన్యూ విభాగం వారు ప్రాపర్టీ డిమాండ్ నోటీసుల అందజేత సమాచారాన్ని అందజేయాలని, ఇప్పటికీ అందజేయని నోటీసులు ఉంటే పోస్ట్ ద్వారా పంపించడం జరుగుతుందని, పన్ను వసూళ్లలో వేగం పెరగాలని ఈసందర్భంగా కమీషనర్ అన్నారు. ఇంజనీరింగ్ వారు నమోదు చేసే ఎంబీల యందు అభివృద్ధి పనుల సంబంధ పూర్తి వివరాలు సూచించాలని, నాణ్యత సర్టిఫికేట్ ఎంబీ లో ఉండేలా చూడాలని, ఈ-ఆఫీస్ యందు గతంలో నమోదు చేసిన ఫైల్స్‌నే కొనసాగిస్తున్నారని, అలా కాకుండా కొత్తగా నమోదు చేయాలని కమిషనర్ అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఇం ఛార్జి అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఆర్ఎఫ్ఓ పాపయ్య, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సీహెచ్ఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్‌లు జోనా, శ్రీనివాస్ రెడ్డి, ఎంహెచ్ఓ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత
సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రకృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు, సోమవారం వివాహ రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన నూతన దంపతులకు సర్టిఫికెట్‌తో పాటు మొక్కలు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ... మారుతున్న జీవన విధానంలో చెట్లు అంతరించి పోతున్నాయని, దీంతో వాతావరణంలో కాలుష్యం పెరిగి అనారోగ్యాల భారిన పడుతున్నారని అన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సూచించారు.

సబ్ కా మాలిక్ ఏక్ హే

సబ్ కా మాలిక్ ఏక్ హే, సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆకాంక్షించారు. గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తస్లీమాను శాలువాతో సన్మానించారు. సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

జిపి భవనానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-పలిమెల

మండల కేంద్రంలోని పలిమెల గ్రామ పంచాయతీకి ఇప్పటివరకు సొంత భవనం లేక స్కూలు లోనే ఇప్పటివరకు విదులు నిర్వ హించారు. కాని ఇప్పుడు సొంత భవనం ఏర్పా టుకు మండల ప్రత్యేక అధికారి సుధీర్ కుమార్ ఎంపీడీవో చల్లా ప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ జవ్వాజి పుష్పలత తో పాటు పంచాయతీ భవనంకు స్థలం పరిశీలన చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్య దర్శి శ్రీధర్, గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
కలెక్టరేట్ ముట్టడి..

నవతెలంగాణ-సుబేదారి



అర్హులైన పేద లందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు, గుడిసెవాసులకు వ్యక్తి గత పట్టాలు ఇచ్చి డబుల్ బెదురూమ్ ఇండ్ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం క్రింద రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మి పథ కం క్రింద రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా చేయడం జరిగింది. పేదలకు పట్టాలుఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని, ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈమహా ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచినా పేదలకు ఇండ్ల స్థలాలను ఇండ్లను కట్టించడంలో విఫలమయ్యాయని ఆయన విమర్శించారు 2022 నాటికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిరుపేద లందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏఒక్కరికి హనుమకొండ జిల్లాలో ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వడంలో వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. పేదల ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు తక్షణమే ఇవ్వాలని ఉడుత రవీందర్ డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, సారంపెల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య రాగుల రమేష్, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, గుమ్మడి రాజుల రాములు, డి.తిరుపతి, మంద సంపత్, లేచేలా దీప, కాడబోయిన లింగయ్య, వీరాస్వామి, కంచర్ల కుమారస్వామి, జంపాల రమేష్, బొంత కొమురెల్లి, బండి పర్వతాలు, కుమార్, గాదె రమేష్, నోముల కిషోర్, తొట్టె మల్లేశం, జయశ్రీ, నిమ్మల విజేందర్, రమ, సుమలత, స్వరూప, పద్మ, సాంబయ్య తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు.

"బలగం ఫ్యామిలీ రెస్టారెంట్"ను..
ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరూరి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండల పరిధిలోని బావుపేట క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బలగం ఫ్యామిలీ రెస్టారెంట్"ను వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు, ఆరూరి రమేష్ ప్రారంభించి మాట్లాడారు. ముందుగా రెస్టారెంట్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ 66వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు వీసం సురేందర్ రెడ్డి, చకిలం రాజేశ్వర్ రావు, సమన్వయ కమిటీ సభ్యులు పిట్టల కుమారస్వామి, బోడ యుగంధర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శీలం పథ్వీరాజ్, పద్మశాలి సేవా సంఘం అధ్య క్షులు కేదాసి రాకేష్, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, పెద్దమ్మ శ్రీనివాస్(రాయల్), యూత్ నాయకులు వేల్పుల సాయి కుమా ర్‌యాదవ్, కాజీపేట అన్నమాచార్య తదితరులున్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి అండగా
సీఎం సహాయ నిధి

నవతెలంగాణ-కాజీపేట



నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామానికి చెందిన మంద తిరుపతయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని రూ.2 లక్షల 50వేల ఎల్ఓసీ ని మంజూరు చేయించి హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నివాసంలో లబ్ధిదారుకి సోమవారం ఎల్ఓసిని అందించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

వేలేరు మండల ఐకేసి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వేలేరు



తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ (ఐకేసీ) కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వేలేరు మండలం ఐకేసీ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మండల అధ్యక్షుడిగా పిన్ని ంటి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొండం రంజిత్ రెడ్డి, కోశాధికారిగా పుట్ట రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా వెన్నం సంపత్‌రెడ్డి, కొప్పుల శ్రీధర్‌రెడ్డి, సహాయ కార్య దర్శిగా వెన్నం సంతోష్ రెడ్డి, సభ్యులుగా కుంద్రు దేవేందర్ రెడ్డి, మలికిరెడ్డి మల్లారెడ్డి, మెరుగు సంజీవరెడ్డి, సలహాదారులుగా దండ రామిరెడ్డి, కొండం వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కాయిత మాధవరెడ్డి, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దండ్యాల రాకేష్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఐకేసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నరసింహారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి. ఐకేసీ ధర్మసాగర్ మండల అధ్యక్షుడు తోకల జయపాల్ రెడ్డిల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది.



కలెక్టరేట్ ముట్టడికి కదిలిన జనం

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజా సమస్యలలో పాలకులను ప్రశ్నించి ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండా పార్టీ సీపీ(ఐ)ఎం ఇచ్చిన పిలుపులో భాగంగా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సోమవారం రంగసాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు నడుం బిగించి రంగశాయిపేట ఆర్టిఏ జంక్షన్ నుండి ర్యాలీగా బయలుదేరారు. ఆటపాటలతో సందడి చేస్తూ పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు అందించాలని, గుడిసె వాసులకు పక్కా ఇండ్లు నిర్మించాలని ఏకైక లక్ష్యంతో ముందుకు సాగిన చలో కలెక్టరేట్ కార్యక్రమంలో చిన్న, చితక, ముదుసలి, పిల్ల జెళ్ళలతో కలిసి భారీ బహిరంగ సభకు బయలుదేరిన మాదిరిగా తమ హక్కు అయిన ఇండ్ల సాధన కోసం కథనానికి బయలుదేరిన సైనికుల్లా ఒకరి వెంట ఒకరు బయలుదేరారు. సీపీఐఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన బయలుదేరిన ఎర్రదండు సిపాయిలు చీమలదండు వలే కలెక్టరేట్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ వెళ్లారు. వివిధ ప్రజా సంఘాల నాయకుల పర్యవేక్షణలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-నడికూడ



తెలంగాణ రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు జూలై 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ సమ్మెకు దిగు తున్నట్లు నడికూడ మండల గ్రామ పంచాయతీ కార్మికులు హక్కుల సాధన కోసం సోమవారం నడికూడ ఎంపీడీవో రాజేంద్రప్రసాద్‌కు గ్రామ పంచాయతీ సిబ్బంది వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారి డిమాండ్లు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.19500 చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, అర్హులందరికీ ప్రమోషన్ కల్పించాలని, ఇన్సూరెన్స్ రూ.2 లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలని, బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నడికూడ మండల కారోబార్లు పల్లె రామన్న సిఐటి జిల్లా అధ్యక్షులు జేఏసీ మండలాధ్యక్షులు పర్శ భాస్కర్, ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్, భోగం రమేష్, బస్సా రాజు, విజయ్, వెంకటేశ్వర్లు, రాజేష్, శంకర్, చిరంజీవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పభుత్వ పాఠశాలకు
పోర్టబుల్ సౌండ్ సిస్టం వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ పరిధిలోని లాల్‌తండా ప్రభుత్వ పాఠశాలకు సోమవారం ఎన్ఆర్ఐ గుండ్ల మారుతిప్రసాద్- అభినయలు రూ.పదివేల విలువ చేసే పోర్టబుల్ సౌండ్ సిస్టంను వితరణ చేశారు. అలాగే విద్యార్థులకు రాత వస్తువులను ఎడ్ల రవికుమార్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌కు అందజేశారు.ఈసందర్భంగా దాత మారుతి ప్రసాద్-అభినయలను మండల నోడల్ అధికారి లింగారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏనుగల్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హైమవతి, స్థానిక సర్పంచ్ బోడ సుజాత, ఈర్య నాయక్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి : ఎస్ఐ



నవతెలంగాణ-చిన్నగూడూరు

విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గుండంరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో దొంతు సత్తయ్య-సుశీల, వెంకన్నల జ్ఞాపకార్థంతో కుటుంబ సభ్యులు విద్యార్థులకు అందిస్తున్న నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సేవా దృక్పథంతో తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం అభినందనీయం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ చెక్కల మమత, తెలంగాణ ఉద్యమకారుడు ఖాజామీయా, కాంగ్రెస్ యూత్ నాయకుడు కుంట శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి, సురేష్, రత్నకుమారి, దొంతు సత్తయ్య కుటుంబ సభ్యులు నవీన్, పద్మ, స్టాలిన్, సాగర్, సజన్, నిఖితశ్రీ, విష్ణు, వివేక్, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువు చెట్లు హాంఫట్ - సర్పంచ్ ఇష్టానుసారం



నవతెలంగాణ-నర్సింహులపేట

ఓ పక్క హరిత హారం.. మరో పక్క సర్పంచ్ ధన దాహం వెరసి పచ్చని చెట్లు నేలకొరిగి సర్పంచ్ జేబులు నింపుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరిత హారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని వేల కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటి.. వాటి పెరుగుదలకు చర్యలు తీసుకుంటుంటే .. సాక్షాత్తు ఓ గ్రామ సర్పంచ్ ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తు.. గ్రామ చెరువు శిఖంలో ఉన్న సుమారు 30 విలువైన చెట్లను నరికించి అమ్ముకుంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారో..? లేక ప్రభుత్వం లక్ష్యానికి తూట్లు పొడిచే కార్యక్రమానికి చేయూత నిస్తారో..? చూడాలి. చెరువులో చెట్లను అమ్ముతున్నారని ఆ గ్రామ ప్రజలు సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి చెట్లను కొట్టకుండా కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే అందించాలి

మధ్యాహ్న భోజనం వర్కర్లు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం యొక్క వర్కర్ల పెండింగ్ బిల్లులను తక్షణమే అందించాలని మధ్యాహ్నం భోజనం వర్కర్లు ఎస్.సరళ,ఎం.వెంకటమ్మ, మంచాల ఐలమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ యోగేశ్వరరావుకు ఎంపీడీవో శేషాద్రికి ఎంఈఓ గుగులోతు రాముకు ఈ మేరకు వినతిపత్రాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మధ్యాహ్న భోజన పథకం వర్కర్లుగా పిల్లలకు ప్రభుత్వం అందించే ఆహారం, కోడిగుడ్లు అందజేస్తున్నామని, అయినప్పటికీ ప్రభుత్వ కొన్ని నెలలుగా మాకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా సొంత డబ్బులతో కొన్ని నెలలుగా భోజనం ఏర్పడు చేశామన్నారు. మా వద్ద భోజనానికి గుడ్లు, తదితర వస్తువులను తీసుకోవడానికి డబ్బులు లేక దుకాణంలో ఖాతాలు కూడా పెట్టమని అక్కడ బాగా ఖాతా పెరిగి దుకాణదారులు కూడా మాకు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు అధికారులు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని ఆపవద్దు మీరు పెట్టాలన్నారు. మేము ఇప్పుడు తెచ్చిపెట్టే పరిస్థితి లేదని తెలిపారు. ప్రభుత్వం అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన పథకం యొక్క వర్కర్లకు రావాల్సిన పెండింగ్ బకాయి బిల్లులు తక్షణమే అందించేందుకు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.సత్తమ్మ, ఎస్.శ్రీలత, సరోజ, ఉపేంద్ర, యాకమ్మ, నాగమ్మ లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి : జెడ్పీటీసీ



నవతెలంగాణ-నెల్లికుదురు

రైతులకు నాణ్యమైన ఎరువుల విత్తనాలు, పూల మందులను అందించాలని జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి ఎంపీటీసీ వాణి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మహేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ నూతన షాపును సోమవారం ప్రోపరేటర్ వినకొండ మధుకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతన ఎరువుల విత్తనాల పార్టీల షాప్ ప్రారంభించడం రైతులకు అందుబాటులో ఉంచడం శుభసూచికమని, నిర్వహకులు కల్తీ లేని నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన ఎరువులను రైతులకు అందించాలని తెలిపారు. రైతులకు కావాల్సిన ఎరువులను విత్తనాలను అధిక రేట్లకు అమ్ముకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోప్రైటర్ ఇనకొండ మధుకర్ రెడ్డి, కర్షేవా ఎక్జిక్యూటివ్ వేణుమాధవ్, కర్షేవా సేల్స్ ఆఫీసర్ నలమాస శ్రీనివాస్, కోరమాండల్ ఏరియా సేల్స్ మేనేజర్ బి.వెంకటేశ్వర్లు. బత్తిన పార్థసారథి. రైతులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఆందోళన



నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయాలని పిడిఎస్‌యు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సియం కేసీఆర్ అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయకుండా విద్యారంగాన్ని ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని మండి పడ్డారు.మధ్యాహ్న భోజనం అమలు చేయకపోవడం వలన దూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పిడిఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, మండల నాయకులు మహేందర్, జైపాల్, కళ్యాణ్ రామ్, చరణ్, శ్యామలత, స్వప్న వైష్ణవి, పూజిత, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ గ్రౌండ్‌లో విద్యుత్ సౌకర్యం



నవతెలంగాణ-గార్ల

క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ అజ్మీర బాన్సిలాల్‌లు అన్నారు.మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ముందు ఉన్న బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో క్రీడ కారుల సౌకర్యార్థం సోమవారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా నిరుపయోగంగా ఉన్న బాస్కెట్ బాల్ గ్రౌండ్‌ను మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు కొంతమంది దాతలు ముందు కు రావడం అభినందనీయం అన్నారు. క్రీడా కారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడలలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందునూరి మహేశ్వరావు, ఎఈ మహేందర్ బాబు, హెచ్‌యం ఎస్.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ పిఇటి రామన్న, వార్డు సభ్యులు శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీలింగ్ భూమి ఉంటే చుట్టమున్నట్టే..?

మొన్న 174... ఈరోజు 340, 342లలో కబ్జాలు...

కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

నవతెలంగాణ-బచ్చన్నపేట

సీలింగ్ భూమి ఉంటే చుట్టాలు ఉన్నట్లే నన్న చందంగా బచ్చన్నపేట మండలం మారిందనే చెప్పవచ్చు..! మొన్నటికి మొన్న 174 సర్వే నెంబర్లో కబ్జా చేసి జరిగిన సంఘటన మరువక ముందే తాజాగా మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన దళితులు 340, 342 సర్వే నంబర్లలో ఉన్నటువంటి సీలింగ్ భూమిని గత ప్రభుత్వం దళితులకు కేటాయించిందని, అప్పటినుండి ఆ భూములను దళితులు ఎవరు సాగు చేయకపోవడంతో గుర్తించిన తమ్మడపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త, మరికొందరు అట్టి భూమిని కబ్జా చేసి సాగు చేస్తున్నట్లు గ్రామానికి చెందిన మేకల బిక్షపతి కలెక్టర్ శివలింగయ్యకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కలెక్టర్ తహసిల్దార్‌కు కంప్లైంట్ ఫార్వర్డ్ చేసి వెంటనే రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా ఆదేశించినట్లు తెలిసింది. ఇదే విషయమై కంప్లైంట్ ఇచ్చిన బిక్షపతితో మాట్లాడగా 340,342 భూములలోని సీలింగ్ భూమిని దళితులకు ఇచ్చారని అట్టి భూమిలోకి ఎవరు రాకపోవడంతో గత రెండు సంవత్సరాల క్రితం ఇచ్చిన దళితుల వారసులు రాగా ఈ భూమి మీది కాదు మాది అని బెదిరించినట్లు తెలిపారు. దానితో ఆ భూములకు సంబంధించిన వారసులు వెళ్లిపోయినట్లు తెలిసింది. కాగా గ్రామానికి చెందిన కొందరు దళితులు అట్టి భూమిని వెంటనే ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని లేనియెడల ఆ భూమి అధికారులు అండదండలతో భూ కబ్జా కోర్లు కబ్జా చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆ సర్వే నెంబర్‌లో ఉన్నటువంటి 5 ఎకరాల16 గుంటలను స్వాధీనపరచుకొని మునుముందు భూమినేని నిరుపేదలకు అందించాలని ఆ గ్రామస్తులు కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ సలీమా గంగన్న, బీఆర్ఎస్ మండల నాయకులు మురళీధర్ రెడ్డి సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. మూడోసారి కూడా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మమతా శ్రీను, పార్టీ అధ్యక్షులు ఐలయ్య ఐలయ్య, వార్డు సభ్యులు యాకన్న, వెంకటమ్మ, మల్లయ్య, సెక్రెటరీ శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్‌లతో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రఘునాథ్‌పల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ రైతులు గొడుగు సాయిలు, తౌనికల వెంకటయ్య, చిలువేరు రాజు, చెరుపల్లి కృష్ణయ్య, ఎర్రబెల్లి ఎల్లస్వామి అనే రైతులు తమ వ్యవసాయ భూముల వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, తద్వారా వ్యవసాయం చేసుకోవడం ఇబ్బందిగా ఉందని, సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజావాణిలో అధికారులకు మొరపెట్టుకున్నారు. లింగాలఘణపురం మండలం నాగారం గ్రామానికి చెందిన వెంకటేష్, నరసయ్య భూమిని ఇతరులు ఆక్రమించుకొని పట్టా చేయించుకున్నారంటూ ఆ పట్టానురద్దు చేయాలని బాధిత రైతులు దరఖాస్తు చేసుకున్నారు. జనగామ పట్టణానికి చెందిన దర్గా నగర్ వాసులు తమ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేయించవలసిందిగా అధికారులను కోరుతూ విజ్ఞప్తి చేశారు. లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన కొమ్మరాజుల స్వామి ప్రభుత్వ ఇచ్చిన భూమికి పట్టేదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. చీటూరు గ్రామానికి చెందిన గోలు ఎల్లమ్మ అనే నిరుపేద మహిళా తనకు పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా కోరారు. నర్మెట్ట మండలం ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రత్న తండాకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ ధరావత్ రమేష్ నాయక్ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. రఘునాథపల్లికి చెందిన కోనూరు వెంకటేశ్వర్లు బీసీ కార్పొరేషన్ నుండి రుణం ఇప్పించాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రామిరెడ్డి, డిపిఓ రంగాచారి, జెడ్పి సీఈవో వసంత, సిపిఓ ఇస్మాయిల్,జిల్లాసంక్షేమ శాఖ అధికారి జయంతి, క్రీడల యువజన శాఖ అధికారి గోపాల్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, ఉద్యానవన శాఖ అధికారి కేఆర్ లత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన తెలంగాణ ప్రభుత్వం

అత్యధికంగా పోడు పట్టాలు అందుకుంటున్న నియోజకవర్గం ఇల్లందు - ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపింది తెలంగాణ ప్రభుత్వం అని ఇల్లందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని ఇసుకమేది, మిర్యాల పెంట, లక్ష్మీపురం, నారాయణపురం, కంబాలపల్లి, కొయగూడెం, అల్లిగూడెం, జగత్రావుపేట, కస్తూరి నగర్, నామాలపాడు, కంబాలపల్లి గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్‌తో కలిసి పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ పోడు పట్టాల పంపిణీతో గిరిపుత్రులు సంతోషంలో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పట్టాల కోసం ఎదురు చూస్తున్న పోడు రైతుల కల నెరవేరిందన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా పోడు పట్టాలను అందుకుంటున్నది ఇల్లందు నియోజకవర్గమన్నారు. పోడు రైతులు వ్యవసాయం చేయడం కోసం అధికారులతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. నేడు ఆ సమస్యలన్నీ తొలగిపోడు పట్టాలను అందుకుంటున్న రైతులకు రైతు బంధు, రైతు బీమా వర్తించనుందన్నారు. త్వరలోనే వారి అకౌంట్లో డబ్బులు జమ కానున్నాయన్నారు.ఈ సందర్భంగా గిరిజన ప్రజలు నియోజకవర్గంలో మరోసారి ఎమ్మెల్యేగా హరిప్రియను గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేపూరి మౌనిక, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మండల వైస్ ఎంపీపీ తాతా గణేష్, ఎంపీడీవో చలపతి రావు, తహసిల్దార్ రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, పోడు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు త్వరితగతిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజలు తమ సమస్యలకు గ్రీవెన్స్‌లో అందజేసిన (84) దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అభిలాష అభినవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ కలిసి స్వీకరించారు. అధికారులు వీలైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ మండలం అమ్మపాలెం చెందిన వంకాయల అనిత కొత్తగా రేషన్ కార్డు ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు. గూడూరు మండలం అయోధ్యాపురానికి చెందిన సుభాష్ రెడ్డి తన పేరుపై గల సర్వే నెం. 37/3/18 పట్టా భూమికి సర్వే చేసి హద్దులు తెలుపాలని కోరారు. మహబూబాబాద్ పట్టణం కొండపల్లి గోపాలరావు నగర్‌కు చెందిన బానోత్ అశోక్ గత 15 సంవత్సరాలుగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎక్స్-రే టెక్నిషియన్‌గా అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్నానని ఇప్పుడు జిల్లాకు మెడికల్ కాలేజీ వచ్చినందున తను వేరే చోటికి బదిలీ కాకుండా ఆసుపత్రిలోని ఐసియూ విభాగంలో ఖాళీగా ఉన్న రేడియోగ్రాఫర్ పోస్టుకు బదిలీ చేయగలరని దరఖాస్తు సమర్పించా రు. తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన బొల్లికొండ రవి తన కుమారుడైన బొల్లికొండ సరేష్‌నకు మరిపెడ సోషల్ వెల్ఫేర్ గురుకుల పా ఠశాలలో 8వ తరగతి అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. పట్టణంలోని ఈద్గా బజార్‌కు చెందిన షభానాతను షాదీముభారక్ దరఖాస్తు స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్నదని కారణాన్ని తెలిపి వెంటనే తనకు షాదీ ముభారక్ సాంక్షన్ చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో స్వచ్ఛత పారామీటర్స్‌ను స్పెషల్ అధికారులు పరిశీలించాలన్నారు. పారిశుధ్యం, మన ఊరు మనబడి పనుల పురోగతిని పర్యవేక్షించాలని, ఎన్ఆర్ఈజీఎస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా సీజనల్ పరంగా వాతావరణ మార్పులకు సంబంధించిన చర్యలను మున్సిపల్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ వారు దృష్టి పెట్టాలన్నారు.విద్యాశాఖ అధికారులు సంక్షేమ హాస్టల్స్, స్కూల్స్‌లలో విద్యార్థుల హాజరుశాతాన్ని మెరుగు పరిచేందుకు దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో 2021-2022 మహబూబాబాద్ జిల్లా అన్ని శాఖల సంబంధించిన గణాంకాల పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కె.శశాంక, అదనపు కలెక్టర్‌లు అభిలాష అభినవ్, ఎం.డేవిడ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ గ్రీవెన్స్‌లో డి.ఆర్.డి.ఓ సన్యాసయ్య, జెడ్పీ సీ ఈ ఓ రమాదేవి, మునిసిపల్ కమిషనర్ కె.ప్రసన్నారాణి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గూడూరు కాంగ్రెస్‌లో... ఎవరి దారి వారిదే...

అయోమయంలో పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-గూడూరు


మహబూబాబాద్ నియోజకవర్గంలోని గూడూరు మండల కాంగ్రెస్ నేడు రెండు వర్గాలుగా చీలడంతో పార్టీ శ్రేణులు అయోమయానికి గురవుతున్నాయి. ఒకవైపు వచ్చే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాల్సిన నాయకులు, ఎవరికివారు ఆధిపత్యం కోసం గ్రూపురాజకీయాలు నడుపుతుండడం సగటు కాంగ్రెస్ కార్యకర్తలకు మింగుడుపడడం లేదు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించే అభ్యర్థులు కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నునావత్ రాధా, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్‌లు మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో నిత్యం మండలంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు విలేకరుల సమావేశాల ద్వారా ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆశీస్సులతో టికెట్ ఆశిస్తున్న డాక్టర్ మురళి నాయక్ కూడా ప్రచార సరళని జోరుగా కొనసాగిస్తున్నారు. గూడూరులో ముఖ్యంగా పార్టీ బలోపేతానికి నిరంతరం మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ కార్యకర్తలకు అండగా ఉంటూ నిత్యం ప్రజలతో మమేకమయ్యేవారు. పార్టీ టికెట్‌నాశిస్తున్న డాక్టర్ మురళి నాయక్ గూడూరు మండలంలోని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిట్టా వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి అరెం వీరస్వామి, మండల యూత్ అధ్యక్షులు బుల్లి కొండ మధు మరి కొంతమంది ముఖ్య నాయకులతో మండలంలో అన్ని గ్రామాలు. ఏజెన్సీలో విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు.

ఎవరికివారే...

గూడూరు మండల కాంగ్రెస్‌లో ఐక్యత కొరవడింది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్న నేతలు విడివిడిగా, గ్రూపులుగా ఎవరికివారే ప్రచారం చేస్తుండడం పార్టీ శ్రేణులకు ఇబ్బందికరంగా పరిణమించింది. ఒక వర్గానికి సాక్షాత్తు డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి నాయకత్వం వహిస్తుండగా, మరోవర్గానికి కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్యనాయక్ నాయకత్వం వహించడం గమనార్హం. గూడూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా స్థానిక కాంగ్రెస్ నేత స్వర్గీయ ఏపూరి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయాన్నే కొనసాగిస్తున్నారు. డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో ఇటీవల మరో పార్టీ కార్యాలయం త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇదే జరిగితే గూడూరు మండలంలో రెండు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా కొనసాగే పరిస్థితి వుంటుంది. దీంతో పార్టీలో ఐక్యత లేదన్న సంకేతాలు పార్టీ శ్రేణులకే కాక ప్రజల్లోకి వెళ్లే ప్రమాదముంది. ఇటీవల మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టికెట్ ఆశించే మురళి నాయక్ తమ అనుచరులతో కలిసి గూడూరు మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అదే సమయంలో మహబూబాబాద్ టికెట్టు ఆశిస్తున్న మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, టిపిసిసి ప్రచార కార్యదర్శి బెల్లయ్య నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునవత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునవత్ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామీల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. దీంతో అసలు మండల కాంగ్రెస్ పార్టీలో ఏమి జరుగుతోంది..? గ్రూపులకు కారకులు ఎవరు..? ఈ వర్గ పోరు తారస్థాయికి చేరడానికి కారణం ఏంటి..? అన్న చర్చ సర్వత్రా చోటు చేసుకుంది. డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి సైతం గ్రూపులను సమన్వయకపరచకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. ఈ క్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకత్వం జోక్యం చేసుకొని నేతల మధ్య సమన్వయం కుదర్చకపోతే వచ్చే ఎన్నికల్లో తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని పరిశీలకులు, కాంగ్రెస్ సీనియర్లు భావిస్తున్నారు. ఖమ్మం ప్రజా గర్జన సభకు కూడా గూడూరు నుండి రెండు వర్గాలుగా చీలిపోయి మహబూబాబాద్‌లో ర్యాలీ నిర్వహించి అనంతరం ఖమ్మంకు తరలి వెళ్లారు. ఇప్పటికైనా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గ పోరుకు చెక్‌పెట్టాలని, మహబూబాబాద్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని ప్రకటించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ అభిమానులు కోరుకుంటున్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

నమ్ముకున్న కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఇటీవల చేపల వేటకు వెళ్లి పులిగుజ్జ సురేష్ గుండెపోటుతో, గ్రామంలో పందుల రాములు అనే వ్యక్తి మరణించారు. ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వెయ్యిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, పసుమర్తి శాంత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకుష్, పోలేపల్లి గ్రామ సర్పంచ్ పందుల యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు, గజ్జి యాకయ్య ముఖ్య నాయకులు పులి వెంకన్న, పులిపాటి సోమలింగం, పెద్దబోయిన రామ్మూర్తి, పయ్యావుల రామ్మూర్తి, ఎస్ఎంసి చైర్మన్ పులి సోమన్న, గుండగాని వెంకన్న, మాజీ సర్పంచ్ ధారవత్ రవి, తండ, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి బిక్షంను సన్మానించిన కలెక్టర్



నవతెలంగాణ-నరసింహులపేట

తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన మహబూబాబాద్ జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథంలో వ్యాసాలు రాసిన సాక్షి మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి ఈరగాని బిక్షంను కలెక్టర్ శశాంక,ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు సన్మానం చేశారు. నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీతను సన్మానం చేయడం అభినందనీయమని, నరసింహుల పేట ప్రెస్ మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సాయి చందు అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించకపోవడం సిగ్గుచేటు

కెవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ డిమాండ్

నవతెలంగాణ-నరసింహులపేట

కుల వివక్షను పెంచిపోషిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఆటపాటలకు మాత్రమే ఎస్సీ, ఎస్టీలు గుర్తొస్తారా..? ఈ ప్రభుత్వానికి కళాకారుడిగా ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పదవి ఉన్నప్పటికీ అకాల మరణం పొందిన సాయి చందు అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటు అని నరసింహులపేటలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు ఎన్ని పదవులు అనుభవించిన ఏ స్థాయిలో ఉన్నా కూడా అంతిమ సంస్కారాలకు కూడా నేటి సమాజంలో కులం అడ్డొస్తుంది దీనినే ప్రభుత్వమే పెంచి పోషించడం దుర్మార్గపు చర్య గతంలో అధికార పార్టీలో ఉండి ఐదు సార్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పని చేసిన సాయన్న మరణించిన తర్వాత ఈ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించలేదు. తెలంగాణ సమాజాన్ని చైతన్య పరిచే కవిత్వాలు రాసి తనువు చాలించిన గూడ అంజన్న మృతి పట్ల కూడా ఈ ప్రభుత్వం వివక్షే కనబరిచింది. హైదరాబాదులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి ఈ ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచన విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని అన్నారు.



చదువుల తల్లికి మంత్రి ఎర్రబెల్లి బాసట

నీట్‌లో సత్తా చాటిన శృతికి మంత్రికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన శృతి ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించుకొని, నీట్ పరీక్షలో 454 మార్కులు సాధించి, జాతీయ స్థాయిలో 9,292 ర్యాంకుతో ముందంజలో నిలిచారు. మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన చెరిపెల్లి శృతికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హైదరాబాదు క్యాంపు కార్యాలయంలో పేదరికంలో ఉన్న శృతికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఎంబీబీఎస్ చదువు పూర్తయ్యే వరకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తూ బాధ్యత తీసుకుంటుందన్నారు. చదువులో ప్రతిభ కనబరచడానికి పేదరికం అడ్డు రాదని, విద్యార్థిని, విద్యార్థులు శృతిని ఆదర్శంగా తీసుకుని, ముందుకు సాగాలని ఆకాంక్షించారు. శృతి తల్లిదండ్రులు పేదరికాన్ని అనుభవిస్తూ కూలీ పను లు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని, వారికి భారం కాకూడదనే పట్టుదలతో శృతి ప్రతిభను కనబరిచారని తెలిపారు. గూడూరు గ్రామము నుండి అనేకమంది విద్యావేత్తలు, మేధావులు ఉన్నారని, ఐఐటి పితామహుడు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ చుక్కా రామయ్య, గ్రామ ప్రముఖులు చౌడవరపు విశ్వనాథమ్‌లు గూడూరు గ్రామానికి చెందిన వారని, వారి స్ఫూర్తితో శృతి విద్యారంగంలో దూసుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, ముదిరాజ్ మహారాజ మహాసభ కన్వీనర్ చిక్కుడు రాములు, బిఆర్ఎస్ అనుబంధ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గుగ్గిళ్ళ యాకయ్య, పులి ఐలోని, దుగ్గిల రామస్వామి, శృతి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రవేట్ పాఠశాలల వాహనాలకు పిట్ నెస్ టెస్టులు నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహ-బాద్ జిల్లా వ్యాప్తంగా ప్రవేట్ పాఠశాలల వాహనాలకు ఫిట్ నెస్ టెస్ట్‌లు నిర్వహించి,ఫిట్ నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఎస్ఎఫ్ఐ మహ-బాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీవో రమేష్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ పాఠశాలలు తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తూ, ఫిట్ నెస్ బస్సులను నడుపుతున్నారని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారితో వాహనాలను నడిపిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 110 బస్సులకే టెస్ట్‌లు నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. చాలా బస్సులు అద్దాలు పగిలి, స్టీరింగ్ వంటి ఉన్న అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవాహిస్తున్నారన్నారు. తక్ష ణమే ఫిట్ నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, జిల్లా నాయకులు ప్రవీణ్, వీరేందర్, అనిల్, సురేష్ పాల్గొన్నారు.

ఈ నెల 6 నుంచి కారోబార్ల సమ్మెబాట



నవతెలంగాణ-కొడకండ్ల

ఈనెల 6 నుండి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ల సమ్మెబాట చేయనున్నట్లు తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల కారోబార్ల మండల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వం గ్రామపంచాయతీలో కారోబార్లుగా పనిచేస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని వెళ్లడం ఇబ్బందికరంగా ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి కారోబార్ల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈనెల 6 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు ఎంపీడీవో వినతిపత్రం అందజేశారు. మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కారోబార్లందరూ ఒక్కదాటి మీదికి వచ్చి సమస్యలు పరిష్కరించే అంతవరకు ప్రతి ఒక్కరు విధులు బహిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, కోశాధికారి నూనె ముందల యాకన్న, కార్యదర్శి సోమ వారం వెంకన్న, సహాయ కార్యదర్శి నామాల ఐలయ్య, కారోబార్లు పాల్గొన్నారు.

జనగామలో స్టడిసెంటర్, కళాక్షేత్రం, ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలి : కల్నల్ డాక్టర్ బిక్షపతి




నవతెలంగాణ-జనగామ

జనగామలో స్టడిసెంటర్, కళాక్షేత్రం, ఓపెన్ ఆడిటోరియం, మినిటాంక్ బాండ్ ఏర్పాటు చేసి విద్యార్థులవిద్యా, వికాసం, కళలు, సాహిత్యరంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేయాలని బమ్మెర పోతన కళా వేదిక వ్యవస్థాపకులు, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి కోరారు. సోమ వారం కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ ఆధ్వర్యంలో పలు సమస్యలపై కలక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో 500 మంది విద్యార్థులు చదువుకునేలా అన్ని సౌకర్యాలతో స్టడీ హాల్‌ను నిర్మించాలన్నారు. బతుకమ్మ కుంటలో ఓపెన్ థియేటర్‌ను ఏర్పాటు చేసి మినీ ట్యాంక్‌బ్యాండ్‌గా మార్చి దివంగత మహానుభావులు, కవులు, కళాకారులు, ప్రముఖుల విగ్రహాలను ప్రతిష్ఠించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో కలక్టర్‌కు వినతి పత్రం సమర్పించి సిఎం కార్యాలయానికి వినతిపత్రాన్ని ప్యాక్స్ చేశారు. ఈ కార్యక్రమంలో కళా,సాహితి సంస్థల బాధ్యులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, సాంబరాజు యాదగిరి, గుగ్గిళ్ల నర్సయ్య, లగిశెట్టి ప్రభాకర్, ఊర సంపత్, చిలుమోజు సాయికిరణ్, వైకుంఠం, వెంకటేశ్వర్లు, గడ్డం మనోజ్, తౌలుపునూరి రామచంద్రం, మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య జనగామ యాదగిరి, జోగు సుదర్శన్, వేముల శ్రీ చరణ్ సాయిదాస్, పండ్ల ప్రభాకర్, జినుక రవీందర్, నడిగోటి శ్రీనివాస్, దామెర లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలు కొత్త కావచ్చు... ప్రజలు కొత్త కాదు...

కాంగ్రెస్ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

రాజకీయాలు నాకు కొత్త కావచ్చు కానీ పాలకుర్తి ప్రజలు నాకు కొత్తేమీ కాదు, పాలకుర్తి ప్రజలు ఎప్పటి నుంచో నన్ను ఆదరిస్తున్నారని పాలకుర్తి కాంగ్రెస్ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఖమ్మంలో ఏర్పాటుచేసిన తెలంగాణ జన గర్జన సభ విజయవంతమైందని అందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినందుకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల రామ్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీవో హత్య కేసులో మరో ఇద్దరి రిమాండ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

రిటైర్డ్ ఎంపీడీవో హత్య కేసులో మరో ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నర్మెట్ట సిఐ నాగబాబు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల 15వ తేదీన నల్ల రామ కృష్ణయ్య,రిటైర్డ్ ఎంపీడీవోను చంపడానికి పథకం రచించి చంపుటకు కుట్రపన్ని హత్య చేయించుటకు సహకరించినటువంటి పస్తం ధర్మయ్య, పస్తం జగన్నాథంలను అరెస్ట్ చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు, ఇట్టి కేసులో ఇంకా విచారణ జరుగుతుందనీ జనగామ ఏసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు.

భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణిమ..

నవతెలంగాణ-నర్మెట్ట



ఆశాడ శుద్ధ పౌర్ణిమ భగవాన్ వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని మండలప్రజలు గురుపూర్ణిమను సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని సాయిబాబా, కృష్ణభగవాన్, వేణుగోపాలస్వామి, శివాలయం, హనుమాన్ దేవాలయాలలో ఉత్సవ మూర్తులతో పాటు వ్యాసభగవానుని చిత్రపటాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుంచనకోట పీఠాధిపతి దేశపతి లలితామతి శర్మ, లలిత, పార్నంది రాజేశ్వర శర్మ, సతీష్ శర్మ, ఆమెడపు లక్ష్మయ్య, బిజ్జ సత్యనారాయణ, మడికొండ ఉప్పలయ్య, మహేశ్వరం మురళి దంపతులు, గోపగోని జ్యోతి, రామిడి దేవి, లక్ష్మి, నీలమ్మ వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ 39వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం

నవతెలంగాణ-హన్మకొండ



నేడు లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ 39వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం హంటర్ రోడ్ న్యూ శాయంపేటలోని లయన్స్ భవన్లో రాత్రి 7 గంటలకు జరగనుంది. క్లబ్ అధ్యక్షుడుగా సయ్యద్ సర్వారాజుద్దీన్, సెక్రటరీగా రాయబరపు వినోద్ ఆనంద్, ట్రెజరర్‌గా తెరాల రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే విదంగా లయన్స్ క్లబ్స్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ కొంగ మోహన్ ఆధ్వర్యంలో పాస్ట్ రీజియన్ చైర్మన్ సయ్యద్ ఈక్బాల్ మోహియుద్దీన్ జన్మదినం సందర్భంగా వరంగల్ ఎంజీఎం హాస్పిటల్, హనుమకొండ మిషన్ హాస్పిటల్‌లో అల్పాహార వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిదన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ లయన్ వేంకటేశ్వర్లు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌లు, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొననున్నారు.



పోడు సాగుదారులకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-గార్ల

ఎన్నో ఏండ్లు గా పోడు సాగు చేసుకోని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న పోడు సాగుదారులకు సియం కేసీఆర్ ప్రభుత్వంహక్కు పట్టాలు అందించి వారికి అండగా నిలిచిందని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా అన్నారు. సియం కేసీఆర్ ఆదేశాల మేరకు మండలంలోని బాలాజీ తండ గ్రామంలో సోమవారం 286 మంది పోడు సాగుదారులకు హక్కు పట్టాలను స్దానిక సర్పంచ్ రత్నావత్ శంకర్‌తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పోడు సాగు చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్న పేద గిరిజనులకు తప్పకుండా హక్కు పత్రాలు అందిస్తామని సియం కేసీఆర్ వాగ్దానం చేసి నేటి గిరిజనులకు హక్కు పత్రాలు పంపిణీ చేసి మాట నిలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, ఎంపిటీసి బట్టు నాగరాజు,శేరిపురం సర్పంచ్ సక్రు, కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్, ఎంపిడివో రవీందర్, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పి.రాధాకృష్ణ, నాయకులు వీరారెడ్డి,బి.లక్ష్మారెడ్డి, వి.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఫంక్షన్ హాల్ నుండి ఏపీజీవీబీకి దారి తీయండి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మండల కేంద్రంలో సోమేశ్వరావు ఫంక్షన్ హాల్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ రెండు ఎదురెదురుగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పరిధిలో 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో 10 గ్రామపంచాయతీల గ్రామాలకు సంబంధించిన ప్రజలు, రైతులు, మహిళా సంఘాల వారు బ్యాంకుకు రావాలంటే బ్యాంకు ఎదురుగా ఉన్న సోమేశ్వరరావు ఫంక్షన్ హాల్ వద్ద దిగి 200 అడుగుల దూరం నడిచి యూటర్న్ తీసుకొని బ్యాంకు రావలసి వస్తున్నదని వారు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు సర్వీస్ గ్రామాలలో మెజార్టీ గ్రామాలు ఇదే దారి గుండా రావాల్సి ఉన్నది. బ్యాంకు పని మీద వచ్చే మహిళలు,వృద్ధులు చుట్టూ తిరిగే రావడానికి ఇబ్బంది అవుతుందని వాపోతున్నారు.ఇదే సందర్భంలో బ్యాంకు వచ్చిన వారిలో కొందరు ఫంక్షన్‌లో జరిగే ప్రోగ్రామ్, ఫంక్షన్ గాని హాజరు కావాలంటే కూడా తిరిగి వెళ్లవలసి వస్తుందని విచారణ వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని ఫంక్షన్ హాల్, బ్యాంకు మధ్య కాలినడకన దారి తీయాలని బ్యాంకు వినియోగదారులు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బి డిఈ వి. జీవన్ కుమార్‌ను వివరణ కోరగా కాలినడక దారి తీయడం డివైడర్ నిర్మాణం పూర్తయిన తర్వాత సాధ్యం కాదన్నారు.

చెరువులో చెత్త డంపింగ్...
పంచాయతీ ఆదేశాలు భేఖాతర్...

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో ప్రభుత్వ ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో పోయవలసిన ఇంటింటా సేకరించిన తడిపోడి చెత్తను చెరువు స్థలంలో పోస్తున్నారని గ్రామ ముదిరాజ్ మత్స్యకారుల సంఘం నాయకులు చాదర బోయిన యాదయ్య, నీల పాపయ్యలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటా సేకరించిన తడిపోడి చెత్త , బాటిల్స్, ప్లాస్టిక్, కలుషిత పదార్థాలు అన్ని తీసుకువచ్చి చెరువులో డంపింగ్ చేస్తున్నారని, తద్వారా చేపలు చనిపోయే ప్రమాదం ఉంటుందని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామంలో సేకరించిన చెత్తను సిగ్రిగేషన్ షెడ్డులోనే డంపింగ్ చేయాలని, చెరువులో చెత్తను పోస్తున్న పంచాయితీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం సొసైటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టాలి

గుగ్గిల పీరయ్య మాదిగ

నవతెలంగాణ-నరసింహులపేట

ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ మలివిడత సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం నరసింహులపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దూరు శ్రీపాల్ మాదిగ మాట్లాడుతూ 5వ తారీకు మరిపెడలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ వర్గీకరణ చేస్తామని చెప్పి బీజేపీ మోసం చేస్తూ తమ సహనాన్ని పరీక్షిస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ వల్ల మాదిగలు బలయ్యారని కృష్ణ మాదిగ ఆరోపించారు. అని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టకపోతే బీజేపీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బీజేపీ పార్టీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలం అని ఎన్నో సభల్లో సమావేశాలలో హామీలు ఇచ్చి మాట తప్పింది అన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణపై మాట్లాడకుండా నాన్చుడు దోరణితో వ్యవహరిస్తూ యావత్తు మాదిగ, మాదిగ ఉపకులాలకు నిలువునా మోసం చేసింది. అని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణను బిజెపి పార్టీ ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రాణరీ మాదిగ, బెల్లగొల్ల వెంకన్న మాదిగ, దూరు మధు మాదిగ, దూరు మహేశ్వరి మాదిగ, గోపాల్, భారతి, వంశీ, సోమక్క, ఉప్పలమ్మ, రాములమ్మ, ఇద్దమ్మా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



పఠనాసక్తి పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

ఎంఈఓ చదువుల సత్యనారాయణ

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ రావు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మండలంలోని గుంటూరు పల్లి పాఠశాలలో సోమవారం పాఠశాలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పఠనోత్సవ కార్యక్రమాన్ని జూన్ 26 నుండి ప్రారంభించిన నేపథ్యం లో ఆయన గుంటూరు పల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాల,టి. సోమారం ప్రాథమికోన్నత పాఠశాలలను ఆయన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో తెలుగు, ఆంగ్ల పుస్తకాలలోని జూన్ నెల పాఠాలు చదివించారు. ప్రస్తుతం జరుగుచున్న పఠనోత్సవ కార్యక్రమాన్ని సంబంధిత ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులలో క్రమంగా పఠన శక్తి ఏర్పడి ఉత్తమ పాఠకులుగా మారుతారన్నారు. నీతి కథలు, కథల పుస్తకాలను, వార్త పత్రికలను, పాఠాలు, ప్రతి రోజూ ఒక పీరియడ్ పూర్తిగా చదివించాలని తెలిపారు.అలాగే పిల్లలు ధారాళంగా చదవడం వలన వారికి మంచి అభ్యసనం జరిగి విషయ అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, రాజేంద్రప్రసాద్, సాంబయ్య, ఆనందమోహన్ పాల్గొన్నారు.

మజీద్ నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు
ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తా

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కొంకపాక గ్రామంలో మైనారిటీలకు నిర్మిస్తున్న మజీద్ అర్ధాంతరంగా ఆట్టి పనులను పూర్తి చేసేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ స్థానిక ప్రజాప్రతినిధులకు, మైనారిటీలకు హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్మితమవుతున్న మజీద్‌ను సోమవారం ఎంపీటీసీ కర్మిళ్ళ మోహన్ రావు, బీఆరెస్ గ్రామ అధ్యక్షులు వివేక్, రైతు బంధు సభ్యులు దండు అశోక్, మైనారిటీ నాయకులు అఫ్జల్‌లతో కలిసి పరిశీలించారు.

ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ-సుబేదారి



ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని జై భీమ్ సాహు అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక ఎల్కతుర్తి మండల కన్వీనర్ మంద కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 774 ముల్కనూర్ వైపు సిద్దిపేట హైవే రోడ్డు పక్కనుండి హుజురాబాద్ వైపు కరీంనగర్ హైవే రోడ్డు పక్కన పట్టు పరిశ్రమ భవనము కేంద్రం ఎల్కతుర్తి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు గల ప్రభుత్వ భూమి ఊర చెరువు కట్ట కింద కలుపుకొని ఉన్నది. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు కేటాయించి ఇంటి నివేషణ పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించాలని అన్నారు. గృహలక్ష్మి ఇండ్లనిర్మాణం కొరకు రూ 3లక్షలు మంజూర్ చేయించి ఇవ్వాలన్నారు. మంద కుమారస్వామి, వీర నారాయణపూర్ ఎల్కతుర్తి మండలం హనుమకొండ జిల్లా జై భీమ్ సాహు అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మధుకర్, గిన్నరపు శ్యామల, పోగుల జ్యోతి , మైదం శారద, తిరుపతమ్మ గొర్రె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి

ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్


నవతెలంగాణ-సుబేదారి



అధిక మొత్తంలో జిల్లాలో విద్యార్థుల నుండి ఫీజుల దోపిడీ చేసిన ప్రైవేట్ విద్యా సంస్థల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. సోమవారం ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ వద్ద ప్రైవేట్ విద్యాసంస్థలు పేద విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టడం జరిగింది. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్, ప్రైవేటు కళాశాలలో ఏసి, నాన్ ఏసి పేర్లతో విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ప్రవేటు యాజమాన్యాలతో కుమ్ముక్కై విద్యార్థి తల్లిదండ్రులకు అన్యాయం చేస్తున్నారన్నారు. స్థానిక మంత్రి, ఎమ్మెల్యేలు స్పందించి ప్రైవేటు యాజమాన్యాల పైన చర్యలు తీసుకోకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి ప్రవేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్, హెచ్ భగత్, పగిడిపల్లి పవన్ గౌడ్, మధు, వినయ్, శివ ప్రసాద్, కార్తీక్ కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య : ఎస్ఐ శ్రీకాంత్

నవతెలంగాణ-కాశిబుగ్గ



విద్య ద్వారానే మనిషి మహోన్నతుడిగా తీర్చిదిద్దబడుతాడని ఏనుమాముల ఎస్సై పోగుల శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, నోట్ బుక్స్, స్టేషనరీని పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏనుమాముల ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు క్రమశిక్షణతో కూడిన కఠోర శ్రమ చేయాలన్నారు. పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్‌తో పాటు స్టేషనరీ ని అందించిన కస్తూరి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కర్ర వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ కొంగర సుదర్శన్, పీఈటి పూజారి అశోక్ బాబు ఉపాధ్యాయులు వేణుగోపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా షూటర్ల ప్రతిభ

నవతెలంగాణ-కాజీపేట



హైదరాబాద్ గచ్చిబౌలి సెంట్రల్ యూనివర్సిటీలో ఇటీవల 9వ రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీలు జరిగగా పోటీలలో వరంగల్ రీ లోడ్ షూటింగ్ అకాడమీకి చెందిన షూటర్స్ ప్రతిభ కనబర్చి కేరళ త్రివేంద్రంలో ఆగస్టులో జరిగే సౌత్ జోన్ షుటింగ్ ఛాంపియన్షిప్ పిస్టల్ ఈవెంట్ నేషనల్స్‌కు ఎంపికయ్యారు. షూటర్, వరంగల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ పోలెపాక రజినీకుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ రీలోడ్ షూటింగ్ అకాడమీ కోచ్ సీఐ ఐటీ కమిషన రేట్ హైదరాబాద్ అల్లూరి ప్రసన్నకుమార్ పిస్టల్ 10 మీటర్స్ సీనియర్స్ టీంలో గోల్డ్‌మెడల్, 25 మీటర్స్ బ్రాంజ్ మెడల్ గెలిచారు. కాగా 10 మీటర్లలో వరంగల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ పొలెపాక రజినికుమార్, పంజాబ్ ఆర్మీ గోడిశాల నవీన్ గౌడ్, వరంగల్ 8 బీఎన్ఎస్పీసీ ఇన్స్పక్టర్ సుజాతదేవి, సంగెం చంద్రశేఖర్, కూచన సాయిప్రసాద్, బి.జ్యోతి, కొట్టె రాజీవ్, 10 మీటర్స్ జూనియర్ దినకర్, గడ్డం కౌశల్, కార్తీక్, యశశ్వి పాల్గొని క్వాలిఫై అయి నేషనల్‌లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. కేరళ నేషనల్స్‌ఎంపికైన వరంగల్ రీలోడ్ షూటింగ్ అకాడమీ షూటర్లను కోచ్‌లు అభినందించారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

దొంతి వెంటే మేమంతా - సొంటి రెడ్డి

నవతెలంగాణ-నెక్కొండ/ నర్సంపేట



నియోజకవర్గంలో ఎదురులేని నేతగా పేరుపొందిన మాజీ శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్న సన్యాసుల మీద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి. మాధవన్న సహకారంతోనే డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జిగా నియామకం అయిన విషయాన్ని గమనించాలని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తు ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నాలు మానుకోవాలి.

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దొంతి మాధవరెడ్డి పై జనాల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక మాపై ఇలాంటి విష ప్రచారాలు చేస్తున్న విషయాన్ని గమనించాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దొంతి మాధవరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని మేమంతా ఆయన వెంటే ఉంటామని సోషల్ మీడియాలో వస్తున్న ఇలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని మేమంతా ఐక్యంగా ఉన్నామని మా మధ్య ఎలాంటి రాజకీయ విభేదాలు లేవని సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు.

బహిరగసభను జయప్రదం చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు

నవతెలంగాణ-నరసింహులపేట

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం తెలపడానికి సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభకు విచ్చేసిన కార్యకర్తలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని యూత్ కాంగ్రెస్ నర్సింహులపేట మండల అధ్యక్షుడు సతీష్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు స్వచ్ఛందంగా తరలివచ్చి ఎన్ని అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నం చేసిన అడ్డంకులను అధిరోహించి బహిరంగ సభ 10 లక్షల పైగా జన సమీకరణ జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలిచి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి రామచందర్ నాయక్‌ను గెలిపిస్తామని అధికార టీఆర్ఎస్ డిపాజిట్ గల్లంతు చేస్తామని వారు హెచ్చరించారు.

నెల్లికుదురు : ఖమ్మంసభను విజయవంతం చేసిన కార్య కర్తలకు కృతజ్ఞతలు అని మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ నిరుపేదలైన వారికి ఇండ్ల పట్టాలి ఇచ్చి ఇందిరా మహిళల పేరుతో గృహాలను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, పోడు భూములకు హక్కు పత్రాలు, నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం, రైతులకు కావాల్సిన వ్యవసాయ పరికరాలు, సబ్సిడీతో విత్తనాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయిలో కార్యకర్తలు రోజురోజుకు పెరుగుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



బయ్యారం : కాంగ్రెస్ జనగర్జన సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు వడ్లముడి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండలంలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంసభను అడ్డుకోవడానికి అధికార పార్టీ నేతలు అంతరాయం కలిగించినా, నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా మారుమూల ప్రాంతాల నుంచి పెద్దయెత్తున స్వచ్ఛం ధంగా తరలివచ్చి, జనగర్జన సభను విజయవం తం చేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ రాయ్‌ను వైద్యులు ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-మట్టెవాడ

భారత జాతి నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించి ప్రజారోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన భారతరత్న డాక్టర్.బిసి. రాయ్‌ని ఆదర్శంగా తీసుకొని వైద్యులు విధి నిర్వహణను కొనసాగించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు వైద్యులకు సూచించారు. జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా సోమవారం డిఎంహెచ్ఓ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల, హెల్త్, వెల్ నెస్ సెంటర్, ఆర్‌బిఎస్‌కే, బస్తీ దవఖానా డాక్టర్‌లతో డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించిచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వైద్యులకు ఆదర్శనీయుడు డాక్టర్ బిసి రాయ్ తన జీవితకాలం 2 రూపాయలతో ప్రజలకు వైద్యం అందించారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలని జాతి నిర్మాణంలో వైద్యులు తమ వంతు పాత్ర పోషించాలని ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగిస్తూ ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. కోవిడ్ సమయంలో డాక్టర్లు విలువైన సేవలందించారని, ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా చేపట్టిన వివిధ చర్యల వల్ల మాత మరణాల రేటు, శిశు మరణాల రేటు చాల తగ్గిందని, డాక్టర్లు తమ పరిధిలోని సిబ్బంది, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. డాక్టర్లు తమ తమ ఉపన్యాసాలలో తమ యొక్క అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



అధికారి డాక్టర్ టి. మదన్మోహన్ రావు, జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యాకూబ్ పాషా, డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డాక్టర్ సుభాష్, డాక్టర్ జయపాల్, డాక్టర్ స్పందన, డాక్టర్ హర్షనీ ప్రియ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రవి కుమార్,ఇతర డాక్టర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఎస్ఓ ప్రసన్నకుమార్, ఏఒ. చంద్రకళ,ఫార్మసీ సూపర్ వైజర శ్రీమతి పద్మజ రాణి, ఎచ్ఈఈఓ చంద్రశేఖర్, డిప్యూటీ డెమో ప్రసాద్, ఆప్తలమిక్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీట్ యూజీ అభ్యర్థుల నీట్ వివరాలు విడుదల

మెడికల్, డెంటల్ ప్రవేశాలకు త్వరలో ప్రకటన జారీ

నవతెలంగాణ-మట్టెవాడ

నీట్ యూజీ ప్రవేశాలకు నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)లో రాష్ట్రానికి చెందిన అభ్యర్థుల నీట్ వివరాలను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం విడుదల చేసింది. నీట్ ర్యాంకుల వారీగా అభ్యర్థుల వివరాలు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ నుండి రాష్ట్రానికి అందింది. నీట్ పరీక్ష దరఖాస్తు సమయంలో అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారీగా చేసిన నమోదు ఆధారంగానే ఈ జాబితా ప్రకటిస్తున్నామన్నారు. ఇది సమాచార నిమిత్తమేనని కాళోజి హెల్త్ యూనివర్సిటీ పరిధిలోని యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు యూనివర్సిటీ మొదట రిజిస్ట్రేషన్ ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేస్తుంది. అభ్యర్థుల దరఖాస్తుల ఆధారంగా ధ్రువ పత్రలను పరిశీలించిన పిదపనే యూనివర్సిటీ మెరిట్ జాబితాను విడుదల చేయడం జరుగుతుందని యూనివర్సిటీ వర్గాలు స్పష్టం చేశారు. కాగా యూజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ ఏడాది మే 7న జాతీయ స్థాయిలో నీట్ అర్హత పరీక్షను నిర్వహించగా, జూన్ 13న జాతీయ స్థాయిలో ఫలితాలు ప్రకటించారు.ఇదిలా ఉండగా ఈ ఏడాది జనరల్ కేటగిరీలో 137 మార్కులు,దివ్యాంగులకు 121, బీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీ విద్యార్థులకు 107 మార్కులు కటాఫ్‌గా నిర్ణయించి ర్యాంకులు ప్రకటించారు.

బెస్ట్ అవలబుల్ స్కూల్‌లో అడ్మిషన్ షురూ

నవతెలంగాణ-వరంగల్

జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి 2023-24 సంవత్సరంగాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం పథకము కింద ఒకటో తరగతి నుండి 5వ తరగతిలో ప్రవేశాలు పొందవచ్చు అని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటవ తరగతి 60 సీట్లు ఐదో తరగతికి 62 సీట్లు కేటాయించబడినవి కావున షెడ్యూల్ కులానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు జులై 3, 2023 నుండి దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. చివరి తేదీ జూలై 15 అని అన్నారు. తల్లిదండ్రులు వారి వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి 1.50 లక్షలు పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రెండు లక్షలకు మించరాదనీ, పుట్టిన తేదీ ధ్రువకరణ పత్రం జత పరచవలెను.ఒకటవ తరగతి విద్యార్థులు జూన్ 1, 2017 నుండి మే 31 2018 మధ్యలో జన్మించి ఉండాలి. ఐదవ తరగతి విద్యార్థులు జూన్ 1, 2013 నుండి మే 31 2014 మధ్యలో జన్మించి ఉండాలి. దరఖాస్తులు లభించు కార్యాలయాలు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయం వరంగల్ సంప్రదించవల సిన ఫోన్ నెంబర్లు 77023 63047, 89198 13074, 8919 55 3026.(2) సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయం నర్సంపేట్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 94 92811481. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వరంగల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎండి అంజద్ పాషా గుండెపోటుతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. జై తెలంగాణ ఆటో యూనియన్ సభ్యులు ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి 4000 జమ చేసి సోమవారం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, సభ్యులు మారేపల్లి భాస్కర్, మాచర్ల సదానందం, ఎండి అంకుషావలి, మై పాషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఉప సర్పంచ్



శాయంపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎండి అంజద్ పాషా, దేశెట్టి సమ్మయ్య అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను సోమవారం శాయంపేట ఎంపీటీసీ దైనంపల్లి జమున, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బియ్యం బస్తాలను అందజేశారు. వారి వెంట నాయకులు మారేపల్లి మోహన్, బత్తుల కార్తీక్, దైనంపల్లి పాపయ్య, ఎండి అంకుశావలి, సమీర్, హైమత్, గట్టు శ్రీనివాస్, కిరణ్, నరేందర్, రాజేందర్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ధర్మశాల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంఆర్సి ఎదుట సోమవారం మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధనకై ఈనెల 7న ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి, మహా ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అనంతరం మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షులు మామిడి రాధమ్మ, ఐరబోయిన గట్టమ్మ, గుండవేన శారద, ముసిగే సునీత తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లిలో గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మహాభారత కావ్యాన్ని రచించిన వేద వ్యాసుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రాచీన సనాతన సాంప్రదాయాల ప్రకారం గురువుకి అంకితం చేసిన ముఖ్యమైన రోజును గురు పౌర్ణమిగా జరుపుకుంటారని, గురువంటే ఉపాధ్యాయులు గురు అంటే చీకటి లేదా అజ్ఞానం తొలగించే వారని అర్థం, గురు పౌర్ణమి అనేది ఆధ్యాత్మిక గురువులు, ఉపాధ్యాయుల మంచితనాన్ని స్మరించే రోజు అని, ఒక బిడ్డకు విద్యను అందించి ప్రకాశవంతము చేసిన వారిగా గురువు ప్రాచీన కాలం నుంచి గౌరవం పొందారని, గురువుతోనే పిల్లల జీవితం సంపూర్ణంగా ఉంటుందని, గురు పౌర్ణమి ప్రతి సంవత్సరం ఆషాడ మాసం పౌర్ణమి తిథి రోజున వస్తుందని అన్నారు. జ్ఞానులైన ఆధ్యాత్మిక విద్యా గురువులకు అంకితంగా గురు పౌర్ణమి కార్యకలాపాల వేడుకగా అభివృద్ధి స్తారని,కానీ నేడు గురుశిష్యుల సంబంధం విలువలతో కూడినదిగా ఉండడం లేదని, ప్రాచీన కాలంలో గురువుల వద్దకే శిష్యులు వెళ్లి విద్య,విలువిద్యలు శాస్త్రాలు రామాయణం, మహాభారతం ఇతిహాసాలు అభ్యసించేవారని, నేడు శిష్యుల వద్దకే గురువులు వెళ్లి విద్యాబోధన చేసే రోజులు వచ్చాయని అందుకే గురు శిష్యుల మధ్య సంబంధాలు తగ్గాయని, గురువులను గౌరవించే పూజించే సాంప్రదాయం రోజు రోజుకు మారుతున్నదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, మోడేమ్ సుకన్య, బాబురావు, పరిషవేణి జ్యోతి, అంగన్వాడీ సూపర్వైజర్ రోజా రాణి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, శీలం సరిత, తాళ్లపల్లి మంజుల, ఆయాలు అరుణ, సరోజన సుశీల, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

సిఐ శ్రీనివాసరావు

నవతెలంగాణ-శాయంపేట

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి లకు లోనవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పరకాల రూరల్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో గల శిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబాకు పంచామత అభిషేకాలు, పుష్పాభిషేకం, అర్చనలు, హారతి కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు నిర్వహించారు. అనంతరం శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్వహించబోయే శ్రీ షిరిడి సాయి మందిర ఆవరణలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సీఐ శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ ఓఎస్డి గడ్డం భాస్కర్, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, ఆలయ కమిటీ చైర్మన్ బిక్షపతి, ట్రస్ట్ సభ్యులు వేణు, ప్రకాశం, రాజు, వెంకటేశ్వర్లు, వెంకటపతి, సంతోష్, భద్రయ్య, శంకరాచారి పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

నవతెలంగాణ-శాయంపేట



విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ను సోమవారం ఆయన సందర్శించి పిల్లలతో మాట్లాడారు. గురు పౌర్ణమి ఆవశ్యకతను వివరించారు. అనంతరం సూరంపేట గ్రామంలోని కమ్యూనిటీ భవనాన్ని ఎమ్మెల్సీ మధుసూదనాచారి సందర్శించి పరిశీలించారు. కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేయడానికి ఎస్టిమేషన్ వేస్తే నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చారు. నరసింహులపల్లె గ్రామంలోని శ్రీ అభయఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకోగా, అర్చకులు గూడ వాసుదేవ మూర్తి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బొమ్మకంటి సాంబయ్య, త్రిపురాల లక్ష్మి, బోల్లెడ్ల రజిత రఘుపతి రెడ్డి, బైరి శ్రీనివాస్, ఎంపిటిసి బత్తిని రజని సత్యం, కో ఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పురుషోత్తం శర్మకి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-ఐనవోలు



వ్యాస మహర్షి జయంతి రోజు నిర్వహించు గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయము నందు వేద పారాయణదారు గట్టు పురుషోత్తం శర్మ ని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, దేవాలయ చైర్మన్ మజ్జిగ జయపాల్, దేవాలయ మాజీ చైర్మన్ మునిగాల సంపత్ కుమార్, దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు మధుకర్ శర్మ, ధర్మకర్త చేవ్వ రాజు, అర్చక సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.

కనులకు కమనీయంగా శాకాంబరీ దివ్య స్వరూపం

వివిధ కూరగాయలు, పండ్లతో, ఓరుగల్లు భద్రకాళికి అలంకరణ



నవతెలంగాణ-మట్టెవాడ

ఏ రూపం లో అలంకరిస్తే ఆ రూపంలో ఒదిగిపోతూ భక్తులకు కన్నుల పండుగగా దర్శనం ఇస్తూ కోరిన కోరికలు తీర్చుతు పిలిస్తే పలికే దైవంగా ఉంటూ వరంగల్ ప్రజలను చల్లగా చూస్తున్న వరంగల్ చరిత్ర ప్రసిద్ధి గాంచిన ఓరుగల్లు శ్రీ భద్రకాళి అమ్మవారు సోమవారం మహా శాకంబరిగా తన దివ్యదర్శనన్ని ప్రసాదించింది. ఎటువంటి రసయన ఎరువులు వేయకుండా సేంద్రియ ఎరువులతో ప్రకృతి రీత్యా రైతులు పండించిన పండ్లు, ఆకుకూరలు, కూరగాయలుతో అమ్మను ఆలయ పూజారుల ఆధ్వర్యంలో అమ్మవారి సేవకులు 6 గంటల పాటు నిర్విరామంగా శ్రమిస్తూ శాకంబరిగా అందంగా అలంకరించారు. ఉదయం 3 గంటల నుండి 9 గంటల వరకు అలంకరణ కొనసాగింది అనంతరం సందర్శకులకు అనుమతిని ఇవ్వడంతో బారులుగా తీరిన భక్తులు భద్రకాళియే శరణం మమ అంటూ రణ ధ్వన శబ్దాలతో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషు భారతి దగ్గరుండి పర్యవేక్షించారు. సందర్శించిన భక్తులకు ప్రసాదం అందేలా చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి భద్రకాళి శేషు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరిగాయి.

శాకాంబరిని దర్శించిన మేయర్ సుధారాణి

ఓరుగల్లు భద్రకాళి సోమవారం శాకంబరిగా దర్శనం ఇచ్చిన నేపథ్యంలో అమ్మవారిని వరంగల్ ప్రథమ మహిళ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఆలయ ప్రధాన పూజారి భద్రకాళి శేషు ఈవో శేషు భారతి ఆలయ మర్యాదలను అనుసరించి స్వాగతం పలికరూ అమ్మవారి దివ్య స్వరూపం దర్శించుకున్న ఆమె వరంగల్ నగర ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు.ఆమెతో పాటు గుండు ప్రభాకర్, గుండు విజయ్ రాజ్, ఆశ్రిత రెడ్డి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

శాకంబరీగా కాశీ విశాలక్ష్మి

నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ స్టేషన్‌రోడ్డులోని శ్రీకాశీ విశ్వేశ్వరాలయము(ఆకారపు వారి గుడి) లోఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా విశాలాక్షి అన్నపూర్ణ దేవికి శాకాంబరీ అలంకరణను సోమవారం కన్నుల పండుగగా ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల పండ్లు, కూరగాయలతో, అంగరంగ వైభవంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ అమ్మవారి కటాక్షం తో దేశ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రతీఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని అమ్మవారిని కొరుకున్ననని అన్నారు. అమ్మవారిని దర్శించడానికి అధిక సంఖ్యలో మహిళలు విచ్చేసి లలిత పారాయణం చేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. భక్తులకు అన్ని ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎన్ వెంకట్రావు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాపక జగన్మోహన్ శర్మ, ఫౌండర్ ట్రస్ట్ ఆకారపు హరీష్ స్వాతీ దంపతులు, భక్తులు నాగలక్ష్మి, సుదామని, జానకీ, సునీత, శార్వాని, అరుణ ,విజయ, పద్మజ, పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలి

ఎల్‌హెచ్‌పిఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకట్

నవతెలంగాణ-సుబేదారి

జనగాం డీటిడీవో పై చర్య తీసుకోవాలని, అక్రమ డెప్యూటేషన్‌లు అన్ని రద్దు చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ డెప్యూటేషన్‌లు పూర్తిగా తప్పుగా జరిగినాయి. డిటీడీవోపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దీనిపై స్పందించినా కలెక్టర్ తక్షణమే వివరణ అడిగి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. డెప్యూటేషన్ రద్దు చేయని యెడల అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున్న డిటీడీవో కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బానోత్ ప్రవీణ్ నాయక్, బానోతు సునీల్ నాయక్ ,భూక్య మోహన్, జేబీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ సభను విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

నవతెలంగాణ-పరకాల

దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో స్థానిక పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 8న అనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, ఆర్పి జయంతిలాల్, గురు ప్రసాద్, దుబాసి వెంకటస్వామి, రాజభద్రయ్య, కౌన్సిలర్లు భద్రయ్య, పూర్ణాచారి పాల్గొన్నారు.

లొంగిపోయిన నక్సలైట్లకు ఉచితంగా ఇళ్ల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-ములుగు



లొంగిపోయిన 38 మంది నక్సలైట్లకు ఉచితంగా ఇళ్ల పట్టాలను అందించినట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా అడిషనల్ కలెక్టర్ జిల్లా ఐటీడిఏ ఆర్డిఓ ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామిఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో లొంగిపోయిన మంది మాజీ నక్సలైట్లకు, నష్టపోయిన నక్సలైట్ కుటుంబాలకు మంత్రి సత్యవతి రాథోడ్ చేతులమీదుగా ప్రభుత్వం వారిచే మంజూరు చేసిన స్థలాన్ని 38 మంది లబ్ధిదారులకు సర్వే నెంబర్ 443/1 ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో ఒక్కకొకరికి 120 గజాల ఇంటి స్థలాన్ని ప్రోత్సాహకంగా అందించారు.రాబోవు కాలంలో మరింతమంది జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో భాగంగా కృషి చేసిన వారికి జీవనోపాధిపరంగా ప్రభుత్వం తరపున ములుగు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున మరింత సహాయాన్ని అందిస్తామని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్‌లు తెలిపారు.



గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి

ఏటురూనాగారం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిదురాల వాసుదేవ్ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లాలోని ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి మండలాలలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని ప్రతి దళిత జర్నలిస్టుకు దళిత బంధు పథకం మంజూరు చేయాలని, ఏటూర్ నాగారం కేంద్రంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం చేయుటకు నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలోని ఐటిడిఏ క్యాంప్ ఆఫీస్‌లో ఏటూరు నాగారం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిదురాల వాసుదేవ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు గిరిజన స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ కు వినతి పత్రం అందజేశారు.

జర్నలిస్టులు అందించిన వినతిపత్రం స్వీకరించిన మంత్రివర్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు బాగా స్వాములుగా ముఖ్య భూమిక పోషించారని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు యూనియన్ నాయకులు రాజు, ఏటూరు నాగారం ప్రెస్ క్లబ్ యూనియన్ నాయకులు వసంత రమేష్, గంపల శివకుమార్, కుదురుపాక ప్రవీణ్ కుమార్, యనమల్ల రాకేష్, ముంద్రాతి ప్రతాప్, ముసుగు గోవర్ధన్ రెడ్డి, నరేష్, వడ్లకొండ వీరయ్య, రమేష్, నరేష్ ,మెరుగు వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పలుగుల గ్రామంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కాళేశ్వరం పరిధి పలుగుల గ్రామంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు మందులు పంపిణీ చేశారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన న జాగ్రత్తలు వివరించారు. ప్రజలకు, బడిపిల్లలకు ఆరోగ్య సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన విషయాలపై అవగాహనా కల్పించారు. అనంతరం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య, ఏఎన్ఎం విజయ, అంగన్‌వాడీ వర్కర్ ఉమా, ఆశా వర్కర్లు సంధ్య, స్వరూప, దేవేంద్ర, జరీనా, తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సిక్లి సెల్ ఎమిమియా(సిరల)కణం బలహీనతను గురించి వివరించారు. ఎస్సీ కాలనీ పాఠశాలలో సూరారం విద్యార్థులకు టీకాలు వేశారు. మాశూక్ అలీ.హెచ్.యస్..ఎ.ఎస్.యం.శైలజ..దుర్గా ఆశ వర్కర్లు పాల్గొన్నారు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధికి చెందిన పాతపల్లి చంద్రుకు రూ 13,500విలువైన సీఎం సహాయ నిధి చెక్కు మంజూరైంది. సోమవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు ఎంపీపీ మల్హర్‌రావు, వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, ఎంపీటీసీ స్వరూప, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్ లబ్ధిదారుకు చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ప్రభుత్వ కార్యక్రమాలు అమలుచేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-భూపాలపల్లి/ములుగు

పకడ్బందీగా ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, సిఎంఆర్ రైస్, బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. పోడు భూముల పట్టా పంపిణి కార్యక్రమాన్ని మరో 4 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. పోడు పట్టాల అందించిన గిరిజనుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించాలని, వానాకాలం రైతు బంధు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం 3వేల ఇండ్ల చొప్పున గృహలక్ష్మి కింద లబ్దిదారులను ఎంపిక చేయాలని అన్నారు. సొంత ఇంటి స్థలం ఉండి ఇండ్లు నిర్మించుకునే వారికి గృహ లక్ష్మి కింద ఎంపిక చేస్తామని, 3 విడతల్లో రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా కలెక్టర్ ప్రత్యేక మానిటరింగ్ చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణి లో నూతన పట్టాదారులు లక్షా 56 వేల మంది బ్యాంకు వివరాలు సేకరించి అప్ డేట్ చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు ప్రతి నెలకు లక్ష్యాలను



నిర్దేశించుకొని పని చేయాలని అన్నారు. సెప్టెంబర్ 30 నాటికి పూర్తి స్థాయిలో పెండింగ్ ఉన్న వానాకాలం 2022 పంట సిఎంఆర్ రైస్ డెలీవరి పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తెలంగాణకు హరితహారం కింద చేపట్టిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మొక్కల సంరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బీసి కులవృత్తులు దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక నాలుగు రోజులలో పూర్తి కావాలని అన్నారు. అనంతరం ప్రతి నెలా 15న ప్రజాప్రతినిధులు సమక్షంలో అర్హులకు లబ్ధి చేకూర్చాలన్నారు. రెండవ దశ గొర్రెల పంపిణీ కార్యక్రమం అమలుకు జిల్లాలో వారిగా ప్రతి నెలా గ్రౌండ్ చేయాల్సిన యూనిట్ల పై లక్ష్యాలు నిర్దేశిస్తామని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందం ఆధ్వర్యంలో గొర్రెల కొనుగోలు చేయాలని అన్నారు. రెండవ విడత పంపిణీ చేసే ప్రతి గొర్రెలకు తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని, పంపిణి చేసిన గొర్రెల యూనిట్ లబ్దిదారుల వివరాలు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు త్వరితగతిన గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో జూలై చివరి వరకు 1700 ఎకరాలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పని చేస్తున్నామని, లక్ష్యం మేర ఆయిల్ పామ్ సాగు పూర్తి చేస్తామని అన్నారు. అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జాయింట్ కలెక్టర్ జిల్లా అటవీ అధికారి బి లావణ్య జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పురుషోత్తం , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు జిల్లా పశుసంవర్థక అధికారి, రంగారావు జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా పౌరసరఫరాల అధికారి , సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి పలు అంశాల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్లు ఇలా త్రిపాఠి,వైవి గణేష్, డిఎఫ్ఓ రాహుల్, డిఆర్ఓ కే రమాదేవి, సివిల్ సప్లై అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గౌస్ హైదర్, డిఆర్డిఓ నాగపద్మజ, ఎస్టిఓ జోగేందర్, డివిఎస్ ఏహెచ్ఓ విజయ భాస్కర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించాలి

జిల్లా ఎస్పి జె సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా పోలీసు అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సమస్యలు పరిష్కరించాలని, బాధితులకు అండగా ఉంటూ, సమగ్ర విచారణ జరిపి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన 17 మంది ఫిర్యాదులను ఎస్పి స్వీకరించారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పి మాట్లాడారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంతో పాటు బాధితులకు న్యాయం చేయడంలో సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులు భూ పంచాయతీలు, సివిల్ పంచాయతీలు సాధ్యమైనంత వరకు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు.

అకడమిక్ క్యాలెండర్‌ను అనుసరించి పాఠశాలలను నిర్వహించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ - ములుగు

అకడమిక్ క్యాలెండర్‌ను అనుసరించి పాఠశాలలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సెక్రెటరీ విజయమ్మ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి "అకడమిక్ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రాలను అకడమిక్ క్యాలెండర్లు పంపించడం జరుగుతుందని అన్నారు. అవి సమస్త యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకి సంబంధిత సిఆర్పిల ద్వారా అందజేస్తామన్నారు. దానిని అనుసరించి పాఠశాలలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. ఈ విద్యా సంవత్సరం ముందు నుండే ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ముందునుంచే శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి ఎ.విజయమ్మ డీఈఓ కార్యాలయ కో ఆర్డినేటర్లు అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి, డీసీఈబీ బోర్డు సభ్యులు రమేష్, డీసీఈబీ సహాయ కార్యదర్శి విక్రం రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఏకాభిప్రాయంతోనే ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ-మంగపేట

దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిన ఉమ్మడి పౌరస్మృతి(కామన్ సివిల్ కోడ్)ని అన్ని మత, సామాజిక, సాంఘిక, వర్గాల ఏకాభిప్రాయంతోనే అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు అన్నారు. సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వివాహం, విడాకులు, మనోవర్తి, వారసత్వం, దత్తత, ఆస్తి హక్కు లాంటి ఆరు అంశాల్లో దేశంలోని అన్ని మతాల, వర్గాల ప్రజలందరికి ఒకే చట్టం ఉండాలని తీసుకొచ్చేదే ఉమ్మడి పౌరస్మృతి అన్నారు. ఈ అంశంపై అధ్యయనం చేసి సిఫారసులను చేసే బాధ్యత విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి ఎస్ చౌహన్ ఆధ్వర్యంలో 2016లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 21వ లా కమిషన్ లో ఏకాభిప్రాయం రాలేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఇది అవసరం లేదని స్పష్టంగా చెప్పినట్టు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం 22వ లా కమిషన్ వేసి ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని రూపొందించి అమలు చేసే ముందు రాజ్యాంగంలో పొందు పర్చిన సమానత్వం, న్యాయం, ఐక్యత విలువలకు భంగం కలుగకుండా చూడాలని అన్నారు. లౌకిక, మత స్వేచ్ఛకు ఆటంకం లేకుండా ఉండాలని ఆర్టికల్ 44వ ఉమ్మడి పౌర స్మృతికి అనుమతి ఇచ్చిన సున్నితమైన అంశంలో లోతైన అధ్యయనం తరువాతనే కామన్ సివిల్ కోడ్ అమలు చేయాలని అభిప్రాయపడ్డారు.

ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ చల్ల రమేశ్ రెడ్డి తండ్రి చల్ల లచ్చిరెడ్డి దశదిన కార్యక్రమం సోమవారం జరిగింది. బాధి కుటుంబాన్నిమాజి మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దుర్గయ్య కూతురు ఇటీవల కర్ణ వేదం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపిటిసి మడక తిరుమల ప్రతాప్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజాబాబు, జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట తిరుపతియాదవ్, పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్, మండల మహిళా అధ్యక్షురాలు బంధిల సత్యమ్మ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.



కార్మిక సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

టీఎస్ఈఈయు-327 సంఘంలో భారీ చేరికలు

నవతెలంగాణ-గణపురం

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో టీఎస్ఈఈయు327 ఐఎన్‌టీయూసీ ముందంజలో ఉందని ఆ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీధర్ అన్నారు. సోమవారం కేటీపీపీ లో టీఎస్ జెన్కో కంపెనీ రాష్ట్ర అధ్యక్షుడు పి మాధవరావు ఆధ్వర్యంలో కేటీపీపిలో పనిచేస్తున్న వివిధ యూనియన్‌లకు చెందిన కిష్టయ్య, రవి, సందీప్, సన్నీసిద్దార్థ, సురేందర్, ప్రభాకర్‌తో పాటు సుమారు 50మంది ఓఅండ్ఎం ఆర్టిజన్ కార్మికులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్ల సదయ్య, రాష్ట్ర నాయకులు ఉమాదేవి, శ్రీనివాసరెడ్డి, ఇంద్రారెడ్డి, రీజనల్ సెక్రటరీ సముద్రాల రాజు, ట్రెజరర్ అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేష్, రీజనల్ నాయకులు కె కల్పన జలపతి, కృష్ణాకర్, వేణు, మాధవరావు, రాజయ్య, బీ లక్ష్మణ్, భూమయ్య, కృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం అనుబంధ ఆలయం శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఎస్ మహేష్, సర్పంచ్ వెన్నపు రెడ్డి వసంత ఎంపీటీసీ రెవెల్లి మమత, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడి రాంరెడ్డి, బండి రాజయ్య, శ్యాం సుందర్, కలికోట దేవేందర్, సిద్ధాంతి బానుప్రకాష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండల కేంద్రంలోని గోవిందరాజస్వామి ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలు సాయి బాబా విగ్రహానికి గురు పౌర్ణమి సందర్భంగా పూజాదీ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి తేజ ప్రవచనాలు చదివి వినిపించారు. గురు పౌర్ణమి సందర్భంగా మాచినేని లక్ష్మి రాజారావు దంపతులు ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గణపురం : గణపురం మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో సోమవారం గురు పౌర్ణమిని పురస్కరించుకొని టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వినయ్ శర్మ జీఎస్సార్‌కు స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జీఎస్సార్‌ను ఘనంగా సన్మానించారు. మాజీ జడ్పీటిసి ముత్యాల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు దూడపాక శంకర్, మామిండ్ల మల్లికార్జున్ జోడు ప్రదీప్, పోశాల మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలను ఆలయ అర్చకులు వినయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం చేశారు.

'4న దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ'

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని పట్టణంలోని బొక్కలవాగు వంతెనపై ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నేడు (మంగళవారం) ఉంటుందని, విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ హాజరు కానున్నారని తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం చంద్రుపెల్లి గ్రామానికి చెందిన గోమాస రాజయ్యకు మంజూరైన రూ.20,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు అక్బర్ ఖాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మహదేవపూర్ మండల ప్రధానకార్యదర్శి కొండగొర్ల సంతోష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గీత మందిర్ లో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతం అంగరంగ వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆశాడా పౌర్ణమి సందర్భంగా ఈలపంటి రాఘవేంద్ర రాజు అధ్యక్షతన టీటీడి ధర్మచార్యులు ఆకుల సుభాష్, నరహరి శర్మశ్రీనివాస చార్యులు, గూడూరు నరేందర్ రెడ్డి,పి లలిత సహకారంతో వ్రతం నిర్వహించారు. సుమారు 100 మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన సహ చట్టం జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్ల తండ్రి చర్లపల్లి తిరుమలయ్య ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, బిఆర్ ఎస్ నాయకులు రంగు లక్ష్మీనారాయణ, ఎర్రబెల్లి పున్నం చందర్ రావ్,సర్పంచ్ పెంతల రాజేందర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



రెవెన్యూ అతిథి గృహంను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ - ములుగు

సోమవారం మేడారంలో రూ.కోటి25 లక్షలతో నిర్మించిన రెవెన్యూ అతిథి గృహంను రాష్ట్ర గిరిజన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగ జ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి,ఐటిడిఏ పీ ఓ అంకిత్, ఓఎస్ డి అశోక్ కుమార్, గ్రంధాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యుడు అజ్మీరా సీతారాం నాయక్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు.

గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం : బీజేపీ

నవతెలంగాణ-ములుగు/వెంకటాపూర్

గ్రామాల అభివద్ధి బిజెపితోనే సాధ్యమని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతల పూడి భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీని జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, విస్తారక్ నవీన్ తమిళ్, మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఆ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన యోధుల కలలను కల్లలు చేస్తూ అవినీతి అక్రమార్జనే ధ్యేయంగా కేసీఆర్ కుటుంబ పాలనతో దోచుకుంటున్నాడని ఆరోపించారు. భాగ్యనగరంలో ఈసారి కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎన్నికల గెలుపునకు రాష్ట్రంలో పరిస్థితులు వేరుగా ఉన్నాయని అన్నారు. ఈనెల 8న పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ వస్తున్నట్టు తెలిపారు. ప్రజలు, బిజెపి శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు అల్లే శోభన్ , రాకేష్ రెడ్డి, కొత్త సురేందర్, కన్నబోయిన వీరేందర్, కాసర్ల సురేష్, సనుగోజు రమేష్, పైడాకుల మల్లేష్, మేకల రమేష్, గొల్లపల్లి రవి, శ్రీనివాస్, నాగేశ్వరరావు,బ్రహ్మాచారి,సదానందం పాల్గొన్నారు.

పోడు భూముల పట్టాలు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం ఇంచన్ చెరువుపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు అజ్మీర రాధ, సభావాత్ మంగు,ఆర్మావత్ గోజి, లావుడియా సురేందర్, సభావాత్ యశోద, లావుడియా సారమ్మ, జాటోత్ పావని, లావుడియా హుస్సేన్, గుగులోత్ షాంపూల, బానోత్ రమేష్, లావుడియా కర్ణ, భూక్య సోటికి సోమవారం పోడు భూముల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్యగౌడ్, జెడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. పాసుపుస్తకాలు ఇవ్వటమే కాక రైతుబంధు కూడా ఇస్తున్నారని అన్నారు. పోడు భూమి విషయంలో ఫారెస్ట్ వారు పెట్టిన కేసులు కూడా ఎత్తివేయాలని అధికారులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. దేశానికి తెలంగాణ ఆదర్శమని అన్నారు. ఎన్నికలు వస్తున్న తరుణంలో మాయమాటలు చెప్పేందుకు కొందరు వస్తారని, వారిని నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, నరసపూర్ ఎంపీటీసీ గోపు స్వప్న వాసుదేవరెడ్డి, వెంకటాపూర్ తహసీల్దార్ మంజుల, రైతు బంధు మండల కమిటీ సభ్యులు అజ్మీర కమల శ్రీనివాస్ నాయక్, పార్టీ నాయకులు బొచ్చు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

'తపాలశాఖలో ఆధార్ సేవలు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా జిల్లాతపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ సేవలు ప్రారంభిస్తున్నట్లు పోస్టల్ శాఖ ములుగు సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రామ్మూర్తి తెలిపారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పదేళ్లకోసారి ఆధార్ అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి అని అన్నారు. తపాల శాఖ ఆధార్ సెంటర్‌ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొత్త ఆధార్ నమోదు ఉచితమని, వివిధ సేవలకు రూ.50 ఫీజు ఉంటుందని తెలిపారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తమిళనాడు రాష్ట్రం, మైలదుతురై జిల్లా ఉపాధ్యక్షుడు ముట్టం సెంథిల్ కుమార్ అన్నారు. సోమవారం బిజెపి భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ నగర్‌కాలనీ, కష్ణ కాలనీ, కాసింపల్లిలో శక్తి కేంద్రం, బూత్ కమిటీలను సందర్శించారు. సెంథిల్ కుమా ర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం తామే చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని వివరించారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో భూపాల పల్లిలో కాషాయ జెండా ఎగిరేవిధంగా పనిచేయాలని పిలుపుని చ్చారు. ఎమ్మెల్యేగా కీర్తి రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ ముత్యాల శ్యామ్, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కోరే సుధాకర్ మద్దూర్ సెల్ కన్వీనర్ శివరాత్రి వేణు, ఫుల్ డ్రైవర్ బడుగు శ్రీనివాస్, పట్టణ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బూర పద్మ బూతు అధ్యక్షులు చల్ల అనిల్ తుటి రాజు, బండి వెంకటేష్ మహిళా నాయకులు స్వప్న, పుష్ప, సరోజన ,రమాదేవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి దళితబంధు ఇవ్వాలి : డీహెచ్‌పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి భద్రయ్య మాట్లాడుతూ దళిత బంధు పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలని, దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. జీవో25ను సవరించి గృహలక్ష్మి పథకాన్ని ప్రతి నియోజక వర్గంలో ప్రతి దళిత కుటుంబానికి వర్తింపజేయాలని కోరారు. ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న దళితులందరికీ జీవో58,59 ప్రకారం పట్టాలు ఇవ్వాలని, దళితులకు ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం భూమి లేకపోతే ప్రయివేట్ భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. భూ పంపిణీకి అసిస్టెంట్ ల్యాండ్ కమిటీని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధులో అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ రామస్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నేరెళ్ల జోసఫ్, సెగ్గం కుమారస్వామి, మరాటి కాంతారావు, పెద్దమాముల సంధ్య, పొన్నగంటి లావణ్య అనురాధ, సాబీర్, రజిత, గుర్రం సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

'సికిల్ సెల్ డీసీజెస్' పరీక్షలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చుంచుపల్లి గిరిజన ఆశ్రమ స్కూల్ విద్యార్థులకు సోమవారం 'సికిల్ సెల్ డిసీజెస్'కు సంబంధించిన రక్త పరీక్షలను నిర్వహించినట్లు వైద్యురాలు యమున తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులు సికిల్ సెల్ డిసీస్ తో రక్త హీనతకు లోనయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. ప్రతి విద్యార్థి నుండి రక్త పరీక్షలు సేకరించి ముందుగా వ్యాధిని గుర్తించడంతోపాటు ఇతర ఆరోగ్య సమస్యల నుండి రక్షించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులలో భాగంగా సికిల్ సెల్ డీసీజెస్ సోకే ప్రమాదం ఉందని అన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఆస్పత్రి పరిధిలోని అన్ని ఆశ్రమ, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ శైలజ, హెచ్వీ ముత్తమ్మ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

సికిల్ సెల్ వ్యాధి పట్ల అవగాహన

ఏటూరు నాగారం ఐటిడిఏ : సికిల్ సెల్ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వాలు చేపట్టిన ఉచిత పరీక్షలను విద్యార్థులు చేయించుకోవాలని రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుమలత తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పరీక్షలు చేశారు. వైద్యులు మౌనిక, చాముండేశ్వరి, సుచిరిత, అనూష, సీహెచ్ఓ శారద, హెచ్ఎస్ కమల, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, స్కూల్ హెడ్మాస్టర్ రేవతి, హెచ్‌డబ్ల్యూఓ శ్రీలత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సికిల్ సెల్ స్క్రీనింగ్ ప్రారంభం

వెంకటాపూర్ : సికిల్ సెల్ స్క్రీనింగ్‌ను సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మెడబోయిన అశోక్ స్థానిక వైద్యాధికారి శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. మండలంలోని 18 సంవత్సరాల లోపు ఎస్టీ పిల్లలకు సికిల్ సెల్ పరీక్షలు ఐదు రోజులపాటు నిర్వహిస్తారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క చిన్నారికి ఈ పరీక్షలను చేసుకొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లోని పిల్లలు సికిలి సెల్ ఎనీమియా వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొని ప్రతి ఒక్క గిరిజన విద్యార్థికి రక్త నమూనా పరీక్షలు చేసేందుకు వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. అలాగే పాలంపేట, నల్లగుంట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించగ అందరికీ నెగిటివ్ వచ్చిందని తెలిపారు. డాక్టర్ అనిత, డాక్టర్ చందన, సిహెచ్ వో సదానందం, పిహెచ్ఎన్ శోభ, ఎల్ టి కష్ణ, ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రం, ఏఎన్ఎంలు అనురాధ, స్వప్న, స్వర్ణలత, కనకలక్ష్మి ఆశా కార్యకర్తలు మాధవి, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి ఎలక్ట్రికల్ మేళతాళం బహూకరణ

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని శ్రీఉమాచంద్రశేఖరస్వామి ఆలయంలోని సాయి బాబా ఉప ఆలయానికి మండల కేంద్రానికి చెందిన తునిక వీర రాఘవాచారి, ధనలక్ష్మీ దంపతులు సోమవారం సుమారు రూ.20 వేల విలువ చేసే ఎలక్ట్రికల్ మేళతాళాన్ని బహూకరించినట్లు ఆలయ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ తెలిపారు. ఆలయ కళ్యాణ మండపంలో కమటీ సభ్యుల సమక్షంలో వీరరాఘవాచారి, ధనలక్ష్మీ దంపతులు అందజేసినట్లు వారు తెలిపారు. వారి స్ఫూర్తితో దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందించాలని చైర్మన్ నరేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు కొమరగిరి కేశవరావు, కస్తూరిబాయి మహిళా మండలి అధ్యక్షురాలు కె.సామ్రాజ్యం, భక్తులు సాగి మణివర్మ, సిద్ధంశెట్టి శ్రీనివాసరావు, రావుల శ్రీనివాస్, పద్మ, సురేష్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరన

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కరపత్రాలను సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు, సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ... పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలో బొక్కలవాగు వంతెన పై దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ నేడు ఉంటుందన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత,భూపాలపల్లి జెడ్పీ